విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 31 మార్చి 2024 8పేజీలు

జగన్ పాలనంతా....

బూం బూం.. స్కామ్ స్కామ్

అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం మెగా డీఎస్సీ - ట్రై సిటీలుగా తిరుపతి, నెల్లూరు, చెన్నై

విద్యా, పారిశ్రామిక హబ్‌గా శ్రీకాళహస్తి : ప్రజాగళం సభలో చంద్రబాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:

జగన్ ఐదేళ్ల పాలనంతా బూమ్ బూమ్.. స్కామ్ స్కామ్ లేనని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. తమది విజన్ ఉన్న కూటమనీ, రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. తాము అధికారంలోకి వస్తే తొట్టతొలి సంతకం మెగా డీఎస్సీపైనే ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం శ్రీకాళహస్తిలో చంద్రబాబు ప్రజాగళం రోడ్డు షో నిర్వహించారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిం దన్నారు. ఒక విధ్వంసకారుడు ముఖ్యమంత్రి అయితే ఆ రాష్ట్రం ఎంత విధ్వంసం అవుతుందో ఏపీనే ఉదాహరణ అన్నారు. రాష్ట్రంలో ఇన్నాళ్ళూ జగన్ అప్రజాస్వామిక, అచకపాలన సాగిందన్నారు. పోలీసులు జగన్ ప్రభుత్వానికి వంతపాడారని విమర్శిం చారు. ఇప్పుడు రాష్ట్రంలో ఈసీ పాలన నడుస్తోందనీ, పోలీసులు పార్టీకి తొత్తులుగా కాకుండా ఒళ్ళు దగ్గర పెట్టుకొని పని చేయాలని హితవు పలికారు.

వివరాలు 2,7లో

మన్నెమాలలో మరణ మృదంగం

- పడకేసిన పారిశుద్ధ్యం

విష జ్వరాలతో చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు మంచాన పడుతున్న వైనం

రోజురోజుకు పెరుగుతున్న వైరల్ ఫీవర్

ప్రభుత్వ,ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు పెడుతున్న వైనం

వారం రోజులలో ఇద్దరు మృతి - కన్నెత్తి చూడని జిల్లా వైద్య శాఖ అధికారులు

భయాందోళనలో మన్నెమాల గ్రామస్తులు

2లో

ఏపిఎస్పీడీసీఎల్ అధికారుల సేవలు ప్రశంసనీయం

- సిఎండి కె. సంతోషరావు

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ జనరల్ మేనేజరుగా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పదవీ విరమణ చేస్తున్న బి. వెంకట సుబ్బయ్య, కె. నరసింహారెడ్డిల సేవలు ప్రశంసనీయమని ఆ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం లోని అనెక్స్ బిల్డింగ్ సమావేశ మందిరంలో శనివారం పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో వారు నియోగదారులకు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ప్రతి ఉద్యోగి నిర్ణీత సమయం తర్వాత పదవీ విరమణ చేయాల్సిందేనని, వారి శేష జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. జీఎం హోదాలో పదవీ విరమణ పొందిన బి. వెంకటసుబ్బయ్య, డిఈఈ హోదాలో పదవి విరమణ పొందిన కే. నరసింహారెడ్డిలు మాట్లాడుతూ ఏపీఎస్పీ డీసీఎల్‌లో వివిధ హోదాల్లో విధుల నిర్వహణలో తమకు సహకరించిన అధికారులు, సిబ్బందికి

2లో

హరి హరీ....? హతవిధీ...?

చిరుద్యోగులచే ఇంటిపనుల ఊడిగం - భర్త రుబాబుతో భార్య అధికార దుర్వినియోగం

- తిరుపతి ప్రభుత్వ ఆరోగ్య శాఖలో దారుణాలు

ఆయన జిల్లా వైద్యశాఖలో సుప్రీం.ఆయన కనుసైగ జేస్తే ఆ శాఖలో సిబ్బందికి మెమోలు వస్తాయి.అంతేకాదు ఉద్యోగాలు కూడా ఊడిపోతాయి.క్షేత్ర స్థాయి ఉద్యోగులు ఆశాఖ జిల్లా కేంద్రం కార్యాలయంలో విధులు నిర్వహించాల్సివున్నా ఆ అధికారి నూతనంగా నిర్మిస్తున్న ఇంటివద్ద ఊడిగం పనులు చేయాల్సిందే. అంతే కాదు ఆయన సతీమణి ఓ ఆయుర్వేద వైద్యులు.ఆమె పనిచేసే ఆసుపత్రిలో ఆమె ,స్వీపర్ ఇద్దరే ఇద్దరు.ఇంకేముంది భర్త ఆశాఖ లో పాలకులు కాబట్టి ఎప్పుడైనా రావచ్చు వెళ్లొచ్చు.అంతే కాదు ఆమె వాడే వ్యక్తిగత కారుకు అటెండర్ నిబంధనలు ఉల్లంఘించి డ్రైవర్‌గా వినియోగించుకుంటున్న దుస్థితి.భర్త రుబాబు తో భార్య అధికార దుర్వినియోగం చేస్తున్న పరిస్థితి.హరి హరీ ..హతవిధీ అంటూ చిరు ద్యోగుల తలలు పట్టుకునే నేపథ్యం లో జిల్లా వైద్యాధికారి కార్యాల యంలో జరుగుతున్న అధికార దుర్వినియోగం,అక్రమాలపై విశాలాంధ్ర ప్రత్యేక కథనం.

2లో

బూం బూం.. స్కామ్ స్కామ్

(మొదటి పేజీ తరువాయి) తాను ముఖ్యమ ంత్రిగా ఉన్నంతకాలం ఓ విజన్ తో పని చేశాననీ, ఇందులో భాగంగానే హైదరాబా దును ప్రపంచం గర్వించేలా ఐటీ హబ్ గా తీర్చిదిద్దినట్లు గుర్తు చేశారు. తిరుపతి, నెల్లూరు, చెన్నై నగరాలను ట్రై సిటీలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెల్లూరు-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కు రూపకల్పన చేశామనీ, ఇందులో భాగంగానే కృష్ణపట్నం ఓడరేవు, రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం, శ్రీకాళహస్తి ప్రాంతంలో టిసీఎల్, సెల్కాన్, కార్బన్, జోహో లాంటి పరిశ్రమలు వచ్చాయని చెప్పారు. అదేవిధంగా తిరుపతిని ఎడ్యుకేషనల్ హబ్ గా చేసేందుకు ఐఐటీ, ఐసర్ ఇన్స్టిట్యూషన్లను తీసుకొచ్చామని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కమిషన్లకు కక్కుర్తిపడి పరిశ్రమలను తరిమేసే స్థాయికి వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్ల పాలనలో ఒక్కసారి కూడా కరెంటు చార్జీలు పెంచలేదనీ, జగన్ పాలనలో 8 సార్లు కరెంటు చార్జీలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచారని మండిపడ్డారు. గతంలో రూ.200 ఉన్న కరెంటు బిల్లు నేడు రూ.వెయ్యికి చేరిందని విమర్శించారు. తాను అధికారంలోకి వస్తే దశలవారీగా మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తానన్న జగన్ రెడ్డి ఆ మద్యం పైనే రాష్ట్రాన్ని నడిపే స్థాయికి దిగజారాడని ఏద్దేవా చేశారు. మద్యంపై రూ.25 వేల కోట్లు అప్పు తెచ్చి రాష్ట్ర ప్రజలను జీవితాంతం మద్యం తాగేలా చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆంధ్ర రాష్ట్రం రూ.13 లక్షల కోట్ల అప్పుల్లో కూలిపోయిందనీ, ఈ అప్పులన్నీ ఎవరు తీరుస్తారు? రాష్ట్ర ప్రజానీకమే కదా అని ప్రశ్నించారు. గేటెడ్ కమ్యూనిటీ లో లాగా పేద ప్రజలు సైతం విలాసవంతమైన జీవితాలు గడపాలని తాను టిడ్కో ఇల్లు నిర్మిస్తే వాటిని పేదలకు పని చేయకుండా, అప్పులు తెచ్చి పప్పు కూడు తిన్నారని విమర్శిం చారు. జగన్ కాలానీల పేరిట ఇంటి స్థలాల విషయంలో రూ.6 వేల కోట్ల స్కామ్ జరిగిందని ఆరోపించారు. పలు మున్సిపాలిటీల్లో కూడా కుంభకోణాలు జరిగాయనీ, తాము అధికారంలోకి రాగానే నయా పైసాతో సహా వసూలు చేస్తామని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, మైనార్టీ వర్గాలు తమ సొంత కాళ్ళపై నిలబడేలా సంపద సృష్టి చేస్తాననీ, సబ్ ప్లాన్ నిధులు కేటాయించి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు దోహదపడ తారని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని మహిళలకు అన్నింటా రాయితీలు, రక్షణ కల్పిస్తామన్నారు. ఆడబిడ్డకు అయ్యే చదువు ఖర్చును భరిస్తామన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి వస్తే ఇక్కడ బియ్యపు మధుసూదన్ రెడ్డి అనే చిన్న సైకో ఉన్నాడని విమర్శించారు. జగన్ పెద్ద సైకో అయితే, బియ్యపు రెడ్డి చిన్న సైకో అని ఎద్దేవా చేశారు. ఈయన గుడినీ, గుడిలో లింగాన్ని మింగేసే రకమని విమర్శించారు. శ్రీకాళ హస్తిలో బియ్యపు రెడ్డి చేసిన అవినీతి అక్రమాలన్నింటినీ వెలికి తీస్తామన్నారు. శ్రీకాళ హస్తి అంటే గుర్తు వచ్చేది బొజ్జల గోపాల కృష్ణారెడ్డి అనీ, ఆయన భావి రాజకీయా లకు ఆదర్శప్రాయం అన్నారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా బొజ్జల సుధీర్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా వరప్రసాద్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, సత్రవాడ మునిరామయ్య, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా, బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరణ మృదంగం

విశాలాంధ్ర - చిట్టమూరు: గత కొద్దిరోజులుగా ప్రబలుతున్న విష జ్వరాలతో మన్నేమాల గ్రామస్తులు వణికి పోతున్నారు.చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు విష జ్వరాల బారిన పడి మంచానికే పరిమితం అవుతున్నారు.ప్రైవేటు వైద్యశాలలకు వెళ్లి చూపించుకున్న జ్వరాలు తగ్గుముఖం పట్టడం లేదని ఈ విషయమై రెండు పర్యాయాలు ఈశ్వరవాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ల పర్యవేక్షణలో రెండు దఫాలు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన తూతూ మంత్రంగా అలంకారప్రాయంగానే జ్వరాల సోకిన ఒకరిద్దరికి పరీక్షలు నిర్వహించి సమీపంలోని ఈశ్వరవాక వైద్యశాలకు వచ్చి చూపించుకోవాలని డాక్టర్లు మన్నేమాల గ్రామస్తులకు తెలిపారు గ్రామంలోని ప్రజలు మేము హాస్పిటల్ వరకు వెళ్లేందుకు కూడా ఎలాంటి సౌకర్యాలు లేవని ఊరు మొత్తం జ్వరాలు బారిన పడి ఉందని డాక్టర్లు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి మా గ్రామంలోని వైద్య సేవలు అందించాలని గ్రామస్తులు తెలిపినప్పటికీ డాక్టర్లు తూతూ మంత్రంగా సేవలందించి వెళ్లిపోయారు అని వీరు చేస్తున్న వైద్య సేవలను గ్రామస్తులు నమ్మలేక ప్రైవేటు వైద్యశాలలకు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నామని ఈ విష జ్వరాలు సోకి దళితవాడలో ఇద్దరు చనిపోయారని వారం రోజుల క్రితం రత్నయ్య,చనిపోగా శు క్రవారం రాత్రి మరొకరు పిగిలం నాగయ్య (70) మృతి చెందారు వీరికి జ్వరం అధికం కావడంతో రక్త కణాలు తగ్గిపోవడం వల్ల వైద్య సేవలు అందించినప్పటికీ రక్త కణాలు పెరగకపోవడంతో చనిపోతున్నారని వైద్య సేవలు అందించిన ప్రైవేట్ డాక్టర్లు చెబుతున్నారు.ఇంత జరుగుతున్నప్పటికీ మన్నేమాల గ్రామంలో బాధితుల నుండి రక్త నమూనాలు సేకరించి పరిశీలనలకు పంపినట్టుగాని అలాగే త్రాగు నీటిని పరీక్షలకు పంపిన దాఖలాలు లేవు ఈ విషజ్వరాలకు కారణం ఏమై ఉంటుందని ఇప్పటికీ మన్నెమాల గ్రామం నుండి 30 మందికి పైగా చిన్నారులు,పెద్దలు ప్రైవేటు వైద్యశాలలలో చికిత్స పొందుతున్నారని వరస మరణాలవల్ల మన్నెమాల దళితువాడ ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న భయాందోళనకు గురై గ్రామం విడిచి వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు మమ్మల్ని ఎవరు ఆదుకునే వారే లేరా అంటూ వారి బాధలను చెప్పుకుంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న మన్నేమాల గ్రామస్తులు.డాక్టర్ నిహారిక వివరణ:- మన్నేమాల గ్రామంలో జ్వరాలు చోకినాయని తమ దృష్టికి వచ్చిన వెంటనే దళితవాడలో బ్లీచింగ్ చల్లించి దోమల నివారణకు పోగిం చేయించాము అప్పటికి జ్వరాలు తగ్గ ముఖం పట్టకపోవడంతో రెండు పర్యాయాలు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటికీ ఏఎన్ఎం,ఆశా వర్కర్లు ఆ గ్రామంలోనే అందుబాటులో ఉన్నారని తమ వద్ద ఉన్న మందులను జ్వరాలు సోకిన వారికి అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

జీడి నెల్లూరు నియోజవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తా

విశాలాంధ్ర- చిత్తూరు: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు డిప్యూటీ సీఎం నారాయణస్వామి మేనల్లుడు రమేష్ తెలిపారు. శనివారం చిత్తూర్ ప్రెస్ క్లబ్ ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం గా నారాయణస్వామి నియోజకవర్గ అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ఇటీవల పిసిసి అధ్యక్షురాలు షర్మిల ను కలిసి తాను గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని తెలిపానని ఇందుకు ఆమె అంగీకరించినట్లు వివరించారు. నియోజవర్గంలో నేడు నారాయణ స్వామికి పూర్తిగా వ్యతిరేకంగా ఉందని చెప్పారు. ఎన్నికల్లో నారాయణస్వామి కూతురుని ఓడించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

హరి హరీ....? హతవిధీ...?

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి జిల్లా కేంద్రంలోని వైద్యశాఖ లో జిల్లా స్థాయి అధికారి ఒకరు అధికారదుర్వినియోగంకు పాల్పడుతున్నట్లు జోరుగా ప్రచారం లో ఉంది.అతని భార్య పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుర్వేద వైద్యులుగా విధులు నిర్వహిస్తున్నారు.వీరు తిరుపతిలోని ఉపాధ్యాయనగర్ సమీపంలో నూతనంగా ఇంటినిర్మాణం చేస్తున్నారు.ఈ క్రమంలో జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో విధులు నిర్వహించాల్సిన అటెండర్ స్థాయి ప్రభుత్వ ఉద్యోగులను భవన నిర్మాణ పనులు చేయిస్తు న్నారని తెలిసింది.అలాగే పలు సొంత పనులు చెప్పి నిర్దేశిత సమయం మించి ఊడిగం చేయించుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు జిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయ పరిధిలో విధులు నిర్వహించాల్సిన అటెండర్ ను భార్య కారుకు డ్రైవర్ గా వాడుకుంటూ అధికార దుర్వినియో గం కు పాల్పడుతున్నారు.ఇదే విషయమై పుత్తూరు ప్రాంతంలోని కొందరు ప్రజానీకం పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే ఆయుర్వేద వైద్యులు సమయపాలన పాటించడం లేదని,ఆమె జిల్లా వైద్యాధికారి భార్య అనే దర్పం ప్రదర్శింస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.శనివారం ఉదయం 9 గంటలకు వైద్యులు హాజరు కావాల్సి ఉండగా 11:45 గంటల కు ఆసుపత్రికి వచ్చారు.కాగా ఆమె రోజువారీ హాజరు పరిశీలిస్తే నిజానిజాలు వెలుగులోకి వస్తాయని అంటున్నారు.వారి ఇంట్లో కొందరు చిరుద్యోగుల వద్ద పనిచేయించు కోవడం,ఒకరిద్దరు ఉద్యోగుల వద్ద తమ కార్లు కు డ్రైవర్లుగా వినియోగించుకుంటున్నారని చెబుతున్నారు.విశేషం ఏమంటే ఆయుర్వేద వైద్యులు వాడుతున్న ఫార్చునార్ కార్నెంబర్ ఏపీ 05డీఎస్ 9963. ఈ కారు ప్రయివేటు వాహనం అయినప్పటికీ ప్రభుత్వ వాహ నం అని బోర్డులు వేయించుకుని నిబంధనలు తుంగలో తొక్కారని విమర్శలు ఉన్నాయి. అంతే కాదు ఆ వాహనం లో సైరన్ మోగించు కుంటు వివిఐపి లాంఛనాలు తో ప్రయాణం సాగిస్తున్నట్లు తెలిసి ంది.సైరన్ వాడకానికి కొత్త నిబంధనలు అమలులో ఉన్న క్రమం లో కూడా భర్త జిల్లా అధికారి అనే రుబాబు తో అక్రమాలకు తెరలేపారని పలువురు చర్చించుకుంటు న్నారు.ఏది ఏమైనా జిల్లా ఆరోగ్య శాఖ అధికారి కుటుంబం అధికార దుర్వినియోగం కు పాల్పడుతున్నట్లు వస్తున్న ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి పారదర్శకంగా పాలనకు చర్యలు తీసుకోవాలని జిల్లా పాలనాధికారికి విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎపిఎస్పీడీసీఎల్ అధికారుల సేవలు ప్రశంసనీయం

(మొదటి పేజీ తరువాయి) కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని సంస్థ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు వీఎన్ బాబు, ఎన్వీఎస్ సుబ్బరాజు, కె. శివప్రసాద రెడ్డి, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, డి.ఎస్. వర కుమార్, వి. సురేష్ కుమార్, పి. అయూబ్ ఖాన్, డి.వి. చలపతి, కె. గురవయ్య, వై. లక్ష్మీ నరసయ్య, కె.ఆర్.ఎస్. ధర్మ జ్ఞాని, ఓఎస్ డిలు శ్రీనివాసులు, ముని శంకరయ్య, జనరల్ మేనేజర్లు ఆది శేషయ్య, రామచంద్ర రావు, పద్మ, మురళి, సురేంద్ర రావు, గోపాల్ కృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పలు ప్రభుత్వ కార్యాలయాలు పరిశీలించిన ఎంపీడీవో నాగరాజు

విశాలాంధ్ర - చిట్టమూరు: మండలంలో ఎం సి సి టీంతో కలిసి చిట్టమూరు మండలం ఎంపీడీవో కేవీ నాగరాజు ఎన్నికల నిబంధనల మేరకు పలు గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా యాకసిరి వదమిక ఆరోగ్య ఉప కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పాటిమిట్ట ప్రాథమిక పాఠశాల, ఘనంగదిబ్బప్రాథమిక పాఠశాల,మొలకలపూడి, చిల్లమూరు,నార్తువత్తూరు,రామాపురం గ్రామాలలో ఉన్న పాఠశాలలలో ఎన్నికల నిబంధనల మేరకు ప్రభుత్వ కార్యాలయాలలో ఎక్కడా రాజకీయ నాయకులు ఫోటోలు వారు చెప్పిన హామీల పోస్టర్లు ఎక్కడ ఉండకుండా తొలగించాలని ఎన్నికల నిబంధనల ప్రకారం ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఆయనతోపాటు ఎం సి సి కమిటీ అధికారి,ఎంపీడీవో నాగరాజు కానిస్టేబుల్ శంకర్ తదితరులు ఉన్నారు.

జగనన్నకు తోడుగా ఉంటామన్న అక్క చెల్లెమ్మలు

మహిళలకు ఎప్పుడూ అండగా ఉంటాం : బియ్యపు శ్రీ వాణి రెడ్డి

విశాలాంధ్ర - రేణిగుంట : వైయస్ జగన్ మోహన్ రెడ్డికి రాష్ట్రంలో అక్కచెల్లె మ్మలు అందరూ తోడుగా నిలబడి మరల ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని మహిళలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రేణిగుంట మండలంలోని కరకంబాడీ పంచాయతీలోని శ్రీనివాసపురం, ఇందిరానగర్, బిసి కాలనీ గ్రామాలలో శనివారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీ వాణి రెడ్డి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శ్రీ వాణి రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని మహిళలకు బియ్యపు కుటుంబం ఎప్పుడు తోడుగా ఉంటుందని వారి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ జనం మెచ్చుకోలు, దుష్ట చతుష్టయం ఎన్ని ఆరోపణలు చేసిన 2024లో జగనన్నకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ కస్తూరమ్మ, సుబ్బరామయ్యా, లక్ష్మినారాయణ, చంద్రమౌళి, రాజేంద్ర, యుగంధర్, త్యాగరాజు, మురగయ్య, సుబ్రహ్మణ్యం, గణేష్,వెంకటేష్, సుబ్రహ్మణ్యం, గోపాలయ్య మరియు రేణిగుంట మండల అధ్యక్షులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, నాయకులు మరియు స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, , కార్యకర్తలు పాల్గొన్నారు.

నానికి ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇవ్వండి

- పులివర్తి నాని సోదరి ధనలక్ష్మి

విశాలాంధ్ర - పాకాల : పులివర్తి నానికి ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇవ్వాలని ఆయన సోదరి ధనలక్ష్మి ప్రజలను కోరారు. శనివారం పాకాల మండలంలోని దామలచెరువు గ్రామపంచాయతీలో ధనలక్ష్మి ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ పులివర్తి నాని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ,నల్లని వారి పల్లి ,శ్రీహరిపురం, కుక్కలపల్లి హరిజనవాడ ,గొల్లపల్లి గ్రామాలలో ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. తన సోదరుడు పులివర్తి నాని గత 2019 ఎన్నికలలో పోటీ చేసి ఓటమి చెందినా ఐదేళ్లపాటు ప్రజలలోనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేశాడని గుర్తు చేశారు. నియోజకవర్గ సమస్యలపై నియోజకవర్గ అభివృద్ధి పై పూర్తిస్థాయి అవగాహన ఉన్నదని నాని ని గెలిపిస్తే చంద్రగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాడని ప్రజలకు తెలిపారు. మే నెల 13వ తేదీ జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి పులివర్తి నానిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుని వివరాలు తెలపండి : సీఐ రామయ్య

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం పనపాకం రైల్వే స్టేషన్ సమీపంలో మృతి చెంది ఉన్న గుర్తుతెలియని వ్యక్తి వివరాలు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని సీఐ రామయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఒక గుర్తు తెలియని పురుషుడు వయసు సుమారు 30 సం. ఉంటాయని ఇతను చంద్రగిరి మండలం పానపాకం రైల్వే స్టేషన్ సమీపంలో బైక్ పై నుండి పడిపోయి 29.03.24 న చనిపోయి నాడు. బైక్ పైనుండి పడిపోయి గాని లేదా ఏదయినా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడం వల్లగాని పడిపోయి గాయాలై చనిపోయి ఉండవచ్చు. ఊరు, పేరు తెలియదు. తెలిసిన వారు చంద్రగిరి పోలీసు వారికి ఫోన్ 0877 2289020 కు తెలియపరచవలసిందిగా సిఐ రామయ్య పేర్కొన్నారు.

సోమల మండలంలో బీసీ యువజన పార్టీ ప్రచారం

విశాలాంధ్ర - సోమల: యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు సోమల మండలము లో ప్రచారం లో భాగంగా యువజన పార్టీ లోని మ్యానీపిస్టో లో మొదటి అంశం ప్రతీ రైతుకి ఒక పాడి అవును ఉచితంగా అందిస్తాము అంటూ ప్రజలకు తెలపగా మద్దతు తెలుపుతూ పలువురు పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యువజన పార్టీ నాయకులు నక్క ఈశ్వర్, రాజన్న, శ్రీనివాసులు, తరుణ్, వెంకటేష్ మరియు కార్యకర్తలు, అభిమానులు పాల్గోన్నారు.

ఈ రంగుల పిచ్చి ఏంటి సారూ ..?

విశాలాంధ్ర -గుడిపాల : గుడిపాల మండలంలోని బసవాపల్లి పంచాయితీ కార్యాలయానికి వైకాప రాగులు తొలగించని అధికారులు ఎన్నికలు కోడ్ అమలులోకి వచ్చి 11 రోజులు గడిచినా అధికారులు ఈ రంగులను తొలగించకుండా చోద్యం చూస్తున్నారు. ఈ రంగులు ఎవరు గమనిస్తారులే అని వదిలేసిన సంబంధిత అధికారులను ఎన్నికల నియమావళి ఉల్లంగన ప్రకారం వేటు వేయ వలిసిందిగా ప్రతిపక్ష నాయకులు డిమాండు చేస్తున్నారు.

వైసీపీ నుండి జనసేనలోకి కొనసాగుతున్న వలసలు

విశాలాంధ్ర-తిరుపతి: వైయస్సార్ కాంగ్రెస్ యువజన విభాగం నగర అధ్యక్షులు బండ్ల లక్ష్మీపతి రాయల్ జనసేనలో చేరిక జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఆరణి శ్రీనివాసులు ఆరణి శ్రీనివాసులు, జనసేన... తెలుగుదేశం...బీజీపీ ఉమ్మడి తిరుపతి అభ్యర్థి కామెంట్స్ యువత పార్టీలోకి రావడం శుభపరిణామంపవన్ కళ్యాణ్ తిరుపతిలో ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డిలు అభివృద్ధి పేరిట అరాచకం సృష్టించారుతిరుపతి ప్రజలు కరుణాకర్‌రెడ్డి , అభినయ్‌రెడ్డి లని ఓడించేం దుకు నిర్ణయం తీసుకున్నారుఆధ్యాత్మిక నగరంలో ప్రజలు ప్రశాంతంగా ఉండేలా చూస్తాభూ మన కుటుంభం చేతిలో తిరుపతి జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి కి నోచుకోలేదుమోది అండతో చంద్రబాబు అనుభవం కు తోడు పవర్ స్టార్ పవన్ తో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది కూటమి ప్రభుత్వం రాగానే యువతకు ఉద్యోగాలు సృష్టి, పరిశ్రమల ఏర్పాటు చేస్తాంకూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అయినా నన్ను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నా హరిప్రసాద్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కామెంట్స్ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేనలో యువత చేరడం సంతోషం వైసీపీకి అభినయ రెడ్డికి లక్ష్మీపతి రాయల్ షాప్ ఇచ్చారువైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇకపై షాక్ లు మాత్రమే మిగులుతాయివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరాచక పాలనను అంతం చేసేం దుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారుజనసేన అభ్యర్థి ఆరని శ్రీనివాసులను ప్రజలు గెలిపించేందుకు ఎప్పుడో నిర్ణయం తీసుకున్నారుప్రజల ఆకాంక్షలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుంది రాజారెడ్డి, జనసేన నగర అధ్యక్షుడు కామెంట్సఅబినయ్ రెడ్డిని ప్రజలు ఓడించడం ఖాయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువత జనసేనలోనికి రావడం సంతోషం అందరం ఐక్యంగా ప్రచారం చేసి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ను గెలిపించుకుంటాం ఆకేపాటి సుభాషిణి, జనసేన పిఏసీ కార్యదర్శిబలిజ సామాజికవర్గానికి ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి చేసింది ఏమి లేదుకరుణాకర్ రెడ్డిని కాపు కాసెందుకు బలిజలు సిద్ధంగా లేరులక్ష్మీపతి రాయల్, జనసేన లో చేరిన నాయకుడుపవన్ కళ్యాణ్ ఆలోచనలు, సిద్ధాంతాలు నచ్చి జనసేనలో చేరావైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువతకి చేసింది ఏమి లేదు..నాతో మొదలైన రాజీనామాలు వైసిపి తిరుపతిలో ఖాళీ అవుతుందిజనసేన ..టిడిపి...బీజేపీ ఉమ్మడి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపు ఖాయమైంది ఆరణి శ్రీనివాసులు మెజార్టీ పెంపుకి మేమంతా కలిసికట్టుగా కృషి చేస్తామన్నారు.

తెలుగుదేశం పార్టీ... బీసీల పార్టీ

- జయహో బీసీ మండల సమావేశం

విశాలాంధ్ర- చిట్టమూరు: మండల పరిధిలోని చిట్టమూరు తెలుగు దేశం పార్టీ కార్యాలయం ఆవరణంలో శనివారం మండల బీసీ సెల్ అధ్యక్షులు కాపులూరు చెంచురామయ్య ఆచారి అధ్యక్షతన జయ హెూ బీసీ సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా అధ్యక్షులు చెంచురామయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని గత తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 34% రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయడం జరిగిందని ఈ రిజర్వేషన్ల వలన ఎంతో మంది బీసీలు ఉన్నత పదవులు పొం దాలని అంతేకాకుండా ఆదరణ పథకం ద్వారా కులవృత్తుల వారికి ప్రభుత్వం నుండి చేతివృత్తుల పనిముట్లు అందజేయడం జరిగిందని నేడు పరిపాలన సాగిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల ప్రభుత్వమని మాటలకే పరిమితం అయిందని ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు బీసీలకు చేయలేదని ఉన్న రిజర్వేషన్ శాతాన్ని కూడా తగ్గించి సుమారు 30 వేల వరకు బీసీలకు రావలసిన రిజర్వేషన్లను ఉన్నత పదవులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కిందని మనమంతా కలిసి గూడూరు నియోజకవర్గ శాసన సభ్యునిగా పాసిం సునీల్ కుమార్ ని గెలిపించుకుని చంద్రబాబు నాయుడుకి బీసీలు గిఫ్టుగా పంపాలని చెంచు రామయ్య తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల పార్టీ కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు మాట్లాడుతూ చిట్టమూరు మండలంలో బీసీలంతా ఒక తాటి మీదకు వచ్చి తమ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే పార్టీ తెలుగుదేశంపార్టీ అని ప్రతి ఒక్కరూ గుర్తించుకొని నారా చంద్రబాబు నాయుడుని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇప్పటికే చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన మరుక్షణమే బీసీలకు 50 సంవత్సరములు వయసు కలిగిన ప్రతి ఒక్కరికి ప్రతినెల 4 వేల రూపాయలు పింఛన్ ఇవ్వడం జరుగుతుందని బీసీలకు ప్రత్యేక చట్టం తెచ్చి ఐదు సంవత్సరముల లోపల 150 లక్షల కోట్ల రూపాయలు బీసీలకు ఖర్చు చేయడం జరుగుతుందని అంతేకాకుండా కనుమరుగైపోతున్న కులవృత్తులను ప్రోత్సహించి వారికి ప్రభుత్వ పరంగా చేయూతనందించి కులవృత్తులను ప్రోత్సహి స్తామని గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు వర్తింప చేసిన రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికలలో యధావిధిగా కొనసా గిస్తామని చంద్రబాబు నాయుడు చెప్పడం బీసీల మీద ఆయనకు ఉన్న అభిమానానికి నిదర్శనమని కిషోర్ నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడూరు బీసీ సెల్ కార్యదర్శి కస్తూరయ్య,కోగిలి మాజీ ఎంపీటీసీ ముజిమీర్,మండల బీసీ సెల్ కార్యదర్శి ఓమన్ రావు,సీనియర్ టిడిపి నాయకులు అంక బాబు, పలువురు టిడిపి నాయకులు,బిసి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గుడిపాల మండల తెదేపా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -గుడిపాల :గుడిపాల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు శ్రీ చలిచీమల సుబ్రహ్మణ్యం నాయుడి 77 వ జన్మదిన సందర్భంగా మండల పార్టీ కేంద్రమునకు భారీగా తరలి వచ్చిన జనం, సుబ్రహ్మణ్యం నాయుడి ని సాలువలతో సన్మానించి, పుష్పగుచ్చాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం కేక్ కట్ చేసి వచ్చిన అభిమానులకు భోజన విందును ఏర్పాటు చేసారు, ఈ కార్యక్రమములో పాల్గొన్న ముఖ్య అతిధులు ఉమ్మడి అబ్యార్థి గురజాల జగన్మోహన్ నాయుడు, జి.జే.యం. ట్రస్ట్ అధినేత చెన్నకేశవులు నాయుడు, మండల తెదేపా ఉప అధ్యక్షుడు అనిల్ కుమార్ , బాలాజీ నాయుడు, కాజురు బాలాజీ, మండల బిజెపి అధ్యక్షుడు ధనుంజయ నాయుడు, సోమనాథ గౌడు, సాయి ప్రతాప్, మండల జనసేన అధ్యక్షుడు రూప్ కుమార్, మల్లెల శివ, తెదేపా, బాజాప, జనసేన ఉమ్మడి పోత్తువలన కార్య కర్తలు మరియు జన సమూహం తరలి వచ్చి సుబ్రహ్మణ్యం నాయుడి ఆసేర్వదించి విందు ఆరగించి వెళ్లారు. ఈ జన్మదిన వేడుకలకు హాజరైన టువంటి ప్రతి ఒక్కరికి సుబ్రహ్మణ్యం నాయుడు పేరు పేరున ధన్యవాదములు తెలియజేశారు.

కేంద్ర బలగాలతో కవాతు

విశాలాంధ్ర -గుడిపాల : రాష్ట్రంలో రాబోవు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికలు సజావుగా జరుగుటకు ఆయా మండలాలలో కేంద్ర సాయుధ బలగాలను ప్రభుత్వం కేటాయించారు. ఈ క్రమంలో గుడిపాల మండలం లో 701 ఆల్ఫా కంపెనీ బలగాలు స్థానిక పోలీస్ స్టేషన్లో హాజర య్యారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ రెడ్డి ,ఎస్.ఐ. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మండలం లోని సమస్యాత్మక గ్రామాలలో సాయుధ దళాలు కవాతు నిర్వహించారు. ఈ క్రమంలో సి.ఐ. రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ మండలం లోని ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగిం చుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

వాస్తవాలకు తిలోదకాలు

కులపరంగా సమీకరణాలు - అధిష్టాన నిర్ణయాన్ని దిక్కరి స్తారా.....?

టిడిపిలో వ్యతిరేక సెగలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఏపీలో తెలుగుదేశం పార్టీ ఎన్నిక కోసం 'ఉనికి'కోసం పోరాడుతున్న తెలుగుదేశం పార్టీ రకరకాల విన్యాసాలు చేస్తోంది.రాజకీయ భవిష్యత్ వెతుక్కుంటున్న తెలుగుదేశం, జనసేన నానా రకాల పాట్లు పడుతున్నాయి.ఏపీ ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు చేసిన ప్లాన్ విఫలం అయిందా? తానొకటి తలిస్తే దైవం ఒకటి తలచడన్న చందాన చంద్రబాబు ప్లాన్ చేసింది ఒకటైతే ఇప్పుడు జరుగుతోంది మరోటిగా ఉంది. మొదట ద్వితీయ శ్రేణి నాయకులలో ఏకపరచడానికి తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠానికి శిరోభారంగా మారింది.సత్యవేడు నియోజకవర్గం లో ఎటు చూసినా కుల పర సమీకరణాల మూలంగా నియోజకవర్గంలో కనబడుతున్నాయి, రిజర్వడ్ సత్యవేడు నియోజకవర్గం కూడ. పెత్తనం చెలయించాలని పరిస్థితులు కనబడుతున్నాయి ముఖ్యంగా సత్యవేడు నియోజకవర్గం రిజర్వేషన్ అయినప్పటికీ నియోజకవర్గంలో ఎక్కడ కూడా ఆ బేధాభిప్రాయాలు స్థానికులు, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో అందరూ ఎలాంటి భేదాలు లేకుండా నియోజకవర్గ అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి వెళ్లేవారు , ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ముందుకు పోవడం ఇదివరకు కనబడేది. అయితే సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలుగుదేశం పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించడం తో తదనంతరం పరిణామాలు చూస్తుంటే అధిష్టాన నిర్ణయానికి సుముఖంగా ఉన్నట్లు కనబడుతున్నాయి... అయితే లో లోపల అంతర్గతంగలొల్లి కొంతమంది నాయకులు వ్యవహార శైలి పట్ల ఆ పార్టీ గ్రామస్థాయి నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధిష్టానం గెలిపే ప్రాధాన్యంగా సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కు తెలుగుదేశం పార్టీ తరపున పట్టం కట్టినా..గతంలో తమ అనుభవ పెత్తనం దూరమై పోతుందన్న బాధతో ఓవర్గం ఆడుతున్న నాటకమే కారణం అని స్థానిక నాయకులు అంటున్నారు. అందులో భాగంగా శుక్రవారం తిరుపతి పట్టణంలో విలాసవంతమైన హెూటల్లో జరిగిన సమావేశానికి పాల్గొన నేతల తీరుపై, గ్రామీణ కార్యకర్తల నుండి నియోజకవర్గ స్థాయి నాయకులు వరకు ఆక్రోసాన్ని వెల్లగకుతున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే గత రెండు వారాలు క్రితం నియోజకవర్గం మండలాలు వారిగా అభ్యర్థిగా ఎంపికై ఇంటింటి గడపగడపకు వెళ్లి నాయకులతో పరిచయం చేసుకున్నారు పార్టీ నిర్ణయానికి పనిచేయాలని అందరినీ కలుపుకొని వెళ్లాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరి గృహాలకు వెళ్లి పరిచయ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తేనెటీ విందుతో ఘన సత్కారం తో స్వాగతం పలికిన నాయకులతో నియేజకవర్గంలో తనకు ఉన్న కున్న పరిచయాలు తో ఒంటరిగానే ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో మమేకమై టిడిపి నాయకులు పరిచయం చేసుకుంటూ నేను మీవాడిని స్థానికుడిని అంటూ నేరుగా ప్రజల నుండి అభిప్రాయం సేకరించే దిశలో వాడ వాడలా టిడిపి కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ తనకు గెలుపుకు సహకరించాలని మొన్నటికి మొన్న తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రేణులతో ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్యే ప్రత్యేకంగా తెలుగుదేశం నాయకులతో సమావేశమయ్యారు. 'ఇకపై పార్టీలో యాక్టివ్‌గా వుంటాను..' అంటూ ఆ సమావేశంలో కోనేటి ఆదిమూలం కార్యకర్తలకు వెల్లడించినట్లు సమాచారం నీకు మేము సహకరించి పార్టీ కార్యక్రమాలు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చినట్లు బాహాటంగా తెలుస్తుంది.సిట్టింగ్ ఎమ్మెల్యేకు తాజా రాజకీయ వర్గాల్లో 'సెగ ' తగిలింది.ఏ ఉద్దేశంతో తిరుపతి పట్టణంలోని విలాసవం తమైన హెూటల్లో జరిగిన సమావేశానికి కులపరమైన సమీకరణాలు అభ్యర్థికి వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేశారని సమాచారం బహిర్గతమైనది. దీంతో నియోజకవర్గంలో అసంతృప్తి జ్వాలలు హైక్యుమెంట్ నిర్ణయం పై న్యాయపోరాటం చేస్తామంటూ టిడిపిలో అసంతృప్తి కారణమైనది. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా కొంతమంది మద్దతుదారులు వ్యతిరేకంగా నిలబడుతున్నారు. ఏపీలో ఎన్నికల సమయం దగ్గర పడుతుండడం తో అన్ని పార్టీల్లో టెన్షన్ పడుతుండగా..టిడిపి మాత్రం మరో టెన్షన్ కూడా జత అయ్యింది. పార్టీ లో అసంతృప్తి జ్వాలాలు రోజు రోజుకు ఎక్కువైపోతున్నాయి. ఈసారి పొత్తులో భాగంగా చాలామందికి సీట్ల సర్దుబాటు అనేది చేయలేకపోయారన్న ఆలోచనలు తెలుగుదేశం అధిష్టానం పునరాలోచనలు పడినది. పార్టీకి జరిగిన డ్యామేజ్ గురించి అర్థం చేసుకునే లాగా చంద్రబాబు నుంచి చివాట్లు రావడంతో కొంతమంది నాయకులు నిశ్శబ్దాన్ని ఆచరిస్తున్నారు. ఏది ఏమైనా సత్తి ఆదిమూలమును మార్చాలని నాయకులు డిమాండ్ చేస్తున్నారు. పార్టీ నాయకుల సమీకరణాలు వారి సోప్రయోజనాలే అన్న చందాగా తమ నాయకులు తీరు కనబడు చున్నదనిస్తున్నాయి శ్రీకాళహస్తి పట్టణంలో శనివారం జరిగే ప్రజాగణం తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లడానికి స్థానిక నాయకులు సిద్ధపడుతున్నట్లు సమాచారం అనంతరం చంద్రబాబు నాయుడు తీసుకునే నిర్ణయాలను బట్టి సత్యవేడు నియోజకవర్గం అభ్యర్థి అంశాన్ని ఎంపిక పరిశీలనలో జరుగుతుందని వాదన తెరపైకి వచ్చింది. నియోజకవర్గస్థాయిలో తెలుగుదేశం అభ్యర్థితో బేరసారాలు కుదరలేదన్న సమాచారంతో వ్యతిరేకిస్తున్నట్లు విశ్వసినీయ సమాచారం. సత్యవేడు అభ్యర్థిపై చంద్రబాబునాయుడు తీసుకునే నిర్ణయాన్ని బట్టి నియోజకవర్గస్థాయి నాయకులు పనిచేయవలసిన అవసరం ఉంటుంది. సత్యవేడు భవిష్యత్తు ఎటో... చూడాల్సిందే అధిష్టాన్ని వ్యతిరేకిస్తారా.... వేచి చూద్దాం..

వైఎస్ఆర్సిపిలో చేరిక సొంత సొంతగూటికి చేరినట్లుంది

విశాలాంధ్ర - వెంకటగిరి : టిడిపిని వీడి వైఎస్ఆర్సిపి లో చేరడం తాను సొంత కుటుంబంలోకి వచ్చినట్లుందని డాక్టర్ మస్తాన్ యాదవ్ పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షనేతగా ఓదార్పు యాత్ర చేసే సమయంలో ఆయనకు 45 రోజులు పాటు వైద్య సేవలు అందించానని, ఆ సమయంలో ఆయన చూపిన ఆప్యాయత మరువలేనిది అన్నారు. దాదాపు ఉనికి కోల్పోయి ఉన్న వెంకటగిరి టిడిపిలో ఐదేళ్ల కష్టపడి నూతన వరవడితో రాజకీయాలు నడిపానని, అయితే తనకు సీటు ఇవ్వకపోగా కనీసం సమాచారం కూడా చెప్పక పోవడంతోనే ఆత్మ అభిమానం దెబ్బతిని పార్టీని విడాల్సి వచ్చిందని మస్తాన్ యాదవ్ తెలిపారు. నెల్లూరు జిల్లాలో ఒక బీసీ నేత కోసం జిల్లాలో అగ్రకులాలకు చెందిన ప్రముఖ నాయకులను వదులుకున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వ పట్టిమ బీసీలపై ఆయనకున్న అభిమానం గతంలో సీఎం వైఎస్ జగన్ తనకున్న పరిచయం కారణంగా పార్టీలో చేరినట్లు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, మాజీ మంత్రి నేదురుమల్లి రాజ లక్ష్మమ్మ దశాబ్దాల కాలంగా వెంకటగిరి అభ్యున్నతికి పాటుపడి రాష్ట్రంలోనే ప్రత్యేకమైన నియోజకవర్గంగా వెంకటగిరిని నిలిపిన వారి వారసుడు నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి నీ ఎమ్మెల్యేగా , సీఎం జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా, ఎంపీ గురుమూర్తిని మళ్లీ ఎంపీగా గెలిపించేందుకు సాయి శక్తుల కృషి చేస్తానని తెలిపారు. నేదురుమల్లి కుటుంబం వెంకటగిరి కి స్థానికులేనని పేర్కొన్నారు. నేదురు మల్లి కుటుంబాన్ని స్థానికేతర్లుగా చెబుతున్న వారు ప్రస్తుత టిడిపి అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీ సాయి ప్రియా.. లేక సూళ్లూరుపేటకు చెందిన కొండేపాటి లక్ష్మీ సాయి ప్రియా నా చెప్పాలన్నారు.

ఉద్యోగస్తులను మోసం చేసి అధికారంలోకి వచ్చిన జగన్

- కురుగొండ్ల లక్ష్మి సాయిప్రియ

విశాలాంధ్ర - వెంకటగిరి : ఎన్నకల ప్రచారం లో బాగంగా వెంకటగిరి పట్టణం 11వ వార్డు రాణిపేట నందు ఇంటింటికి తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకొంటూ ముందు కుసాగేరు వార్డు నందు నివాసం ఉన్నటువంటి ప్రభుత్వ ఉద్యోగస్తులను కలిసినప్పుడు వారు పడుతున్న ఇబ్బందులను తెలిచేసేరు, దానికి స్పందించి రాబోవు ఎన్నికల్లో నాకు అండగా ఉండండి నేను మీ ప్రతినిధిగా మీరు పడుతున్న ఇబ్బందులను కాబోవు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసికెళ్లి మీకు న్యాయం జరిగేల బాధ్యత తొలిసుకొంటాను అన్నారు తదుపరి స్థానిక ప్రజల సలహాలు తీసుకోని వార్డును ఏ విధమైన అభివృద్ధి పనులు చెయ్యాలి అని వారి సూచనలు తీసుకొన్నారు రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు గారు అమలు చేసే సంక్షమా పథకాలు, అభివృద్ధి గురించి వివరించి సైకిల్ గుర్తు పై ఓటు వేసి కురుగుండ్ల రామకృష్ణ కుమార్తె అయినా నేను తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న నన్ను గెలిపించాలని కోరిన శ్రీమతి కురుగొండ్ల లక్ష్మి సాయి ప్రియా ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు, రాష్ట్ర తెలుగుయువత నాయకులు, 3వార్డు కౌన్సిలర్, వెంకటగిరి మండల పార్టీ మాజీ అధ్యక్షులు, పోలేరమ్మ ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు, జనసేన -బీజేపీ నాయకులు, యూనిట్ ఇంచార్జీలు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ, వార్డు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష శిబిరాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలంలో నిర్వహిస్తున్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ కోరారు. శనివారం కాలమునాయుడుపేట పాఠశాల ప్రాంగణంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ లోకేశులు పర్యవేక్షణలో ఆరోగ్య సురక్ష రెండో విడత క్యాంపు జరిగింది. ఈ సందర్భంగా దాసుకుప్పం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిలోనూ ఉందన్నారు. ఆరోగ్యం కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే ఆరోగ్య సురక్ష మొదటి విడత పూర్తికాగా ప్రస్తుతం రెండో విడత కొనసాగుతు న్నట్లు ఆయన గుర్తు చేశారు. పేద రోగులు ఆసుపత్రి చుట్టూ తిరగకుండా వైద్యులే ప్రజల ముంగిట్లోకొచ్చి వైద్యచికిత్స అందించడం ఈ క్యాంపు ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ క్యాంపులో సాధారణ వైద్యులతో పాటు ప్రత్యేక వైద్య నిపుణులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. క్యాంపుకు వస్తున్న ప్రతి రోగికి బిపి,షుగర్, హిమోగ్లోబిన్ వంటి పరీక్షలను వైద్య సిబ్బంది నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీంతోపాటు కంటి వైద్య శిబిరాలు ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హైలెట్గా నిలిచిందన్నారు. ప్రజలు కూడా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాగా ఆరోగ్య సురక్ష రెండో విడత క్యాంపులో పాల్గొన్న రోగులను దాసుకుప్పం పీహెచ్సీ వైద్యులు డాక్టర్ గుణశేఖర్ ఆధ్వర్యంలో చిన్నపిల్లల వైద్య నిపుణులు వాసు,కంటి వైద్య సహాయకుడు దాము తదితరుల బృందం రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. దీంతోపాటు రోగులకు అవసరమైన బిపి, షుగర్, హిమోగ్లోబిన్ తదితర వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ నేపథ్యంలో క్యాంపుకు 344 మంది రోగులు రాగా మహిళలు 179 పురుషులు 165 విద్యార్థులు 15 మంది,మరో 12 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ క్రమంలో రోగులకు ఎంపిహెచ్ఓ సుబ్రహ్మ ణ్యం, పంచాయతీ సెక్రటరీ లోకేశులు రోగులకు మందులను అందించారు. ఈ కార్యక్ర మంలో దాసుకుప్పం పీహెచ్సీ ఎంపిహెచ్ఈఓ సుబ్రమణ్యం,హెల్త్ సూపర్వైజర్ నాగజ్యోతి, అసిస్టెంట్ షణ్ముగం, ఫార్మాసిస్టు భార్గవి,ఏఎన్ఎంలు రోసులిన్, ఇంద్రాణి,సరస్వతి, యమున. స్వాతి,సుమలత, ఎంఎల్ హెచ్పి సుప్రియ,ఆశా వర్కర్లు సుజాత,సిద్ధమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ నాయకుడు పులివర్తి నాని

అవకాశం ఇవ్వండి అభివృద్ధికి అర్థం చెపుతారు
టీడీపీ యువనేత పులివర్తి వినీల్

విశాలాంధ్ర - చంద్రగిరి: నా తండ్రి పులివర్తి నాని నిస్వార్థ నాయకుడని అవకాశం ఇస్తే యువతకు మంచి భవిష్యత్తు, భరోసా కల్పిస్తారని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. శనివారం ఆయన మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి మండలం, ఏ.రంగంపేట పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో జనసేన, టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టగా.. యువత గజమాలలతో సత్కరించారు. వినీల్ ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో పరిస్థితులను యువత అర్థంచేసుకొని ప్రజల్లో కూడా చైతన్యం తీసుకురావాలని పులివర్తి వినీల్ కోరారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే యువత భవిష్యత్తుకు మంచి మార్గం తీసుకొస్తారన్నారని, నిస్వార్థ నాయకుడు నా తండ్రి పులివర్తి నాని తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ప్రతియేటా జాబ్ క్యాలెండర్ తీసుకువస్తానని ఈ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు. మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను దగా చేస్తున్నారని మండిపడ్డారు. విద్యాభ్యాసం పూర్తి చేసుకుని 6,17,000 వేల మంది ఏపీ లో ఉద్యోగాలు కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ఉద్యోగాలు రాక బ్రతుకు తెరువు కోసం యువత వలస వెళ్లిపోతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి పథకం అమల్లోకి వస్తుందన్నారు. బాగా చదువుకొని, ఉద్యోగం దొరకని వారికి నెల నెలా నిరుద్యోగ భృతి వస్తే కనీసం ఆ డబ్బుతో వారు తల్లిదండ్రులపై ఆధారపడకుండా తమకు ఉపాధి దొరికే వరకూ ప్రయత్నం సాగించే వీలు ఉంటుందన్నారు. యువత కోసం సాఫ్ట్వేర్ కంపెనీలు తీసుకొచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తారని హామీ ఇచ్చారు. తన తండ్రికి ఒక్క అవకాశం ఇవ్వాలని పులివర్తి వినీల్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అభిమానులు మహిళలు అనుబంధ సంస్థ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలిటెక్నికల్ కళాశాలలో పాలీసెట్ ప్రవేశపరీక్షకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో పాలీసెట్ 2024 ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి పేర్కొన్నారు. ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు అందరూ శిక్షణకు అర్హులన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి 25వ తేదీ వరకు ఉచిత శిక్షణ జరుగుతుందని ఆమె చెప్పారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు శిక్షణ ఉంటుందన్నారు. సమర్థులైన అధ్యాపక బృందంచే ఈ శిక్షణను ఏర్పాటు చేశామన్నారు .పాలిటెక్నికల్ కళాశాలలో డిప్లొమా కోర్సు ప్రవేశ నిమిత్తం ప్రభుత్వం పాలీసెట్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఆమె గుర్తు చేశారు. అందువల్ల ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణను పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని పాలిటెక్నికల్ వంటి వృత్తి విద్య సాంకేతిక కోర్సుల్లో చేరి తక్కువ వయసులో ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. మరిన్ని వివరాల కోసం 7780319955, 8179433557 మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా ముని ప్రభాకర్

విశాలాంధ్ర -పాకాల : వినియోగదా రుల హక్కులపరిరక్షణ సమితి పాకాల మండల అధ్యక్షులుగా పాతగుంట మునిప్రబాకర్ నియమితులయ్యారు . వినియోగ దారుల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు భాస్కర్ పాకాల పట్టణంలోని పొగతోట నివాసి ముని ప్రభాకర్ ను మండల వినియోగదారుల పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా నియమించారు. నియామక పత్రాన్ని వినియోగ దారుల హక్కుల పరిరక్షణ సమితి చిత్తూరు డివిజన్ అధ్యక్షులు కలికిరి నారాయణ స్వామి చేతుల మీదుగా ముని ప్రభాకర్కి అందచేశారు. ఈ సందర్భంగా మునిప్రభాకర్ మాట్లాడుతూ పాకాల మండల పరిధిలోని వినియోగ దారుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తాననన్నారు. ఈ కార్యక్రమంలో బాలయ్య నాయుడు, తిరుమలనాయుడు,చలపతిరాజు , రావిళ్ళమోహన్ ,రాజు , మోహన్ తదతరులు పాల్గొన్నారు.

కామిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో

వైసీపీలో భారీ చేరికలు

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని 400 మంది పైగా యువత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కామిరెడ్డి రాజారెడ్డి నివాసం వద్ద నిర్వహించిన ఈకార్యక్రమంలో వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి,సూళ్లురుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య,ఎన్.డి.సి. సి.బి చైర్మన్ సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొని యువత చేరికలను స్వాగతించారు. ఈసందర్భంగా కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ యువతులు క్రేజ్ ఉన్న నాయకుడు మా రాజన్న అని అన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయమని తెలిపారు. అరచేతిని అడ్డంగా పెట్టిసూర్యుడు వెలుగును ఎలాఆపలేరో, అదేవిధంగా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆపడం ఎవరి తరం కాదన్నారు. ప్రజలందరూ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను అర్థం చేసుకొని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముందుకు వెళుతున్న జగనన్న ప్రభుత్వానికి మరో సారి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం కామిరెడ్డి రాజారెడ్డి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని,మహిళా సంక్షేమానికి పెద్దపీఠ వేసేలాఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళల సంక్షేమానికి వైయస్ఆర్ చేయూత,వైయస్ఆర్,ఆసరా,కాపు నేస్తం,అమ్మబడి, జగనన్న తోడు, వైయస్సార్ సున్నావడ్డీ,డ్వాక్రా రుణాలు తదితర పథకాల ద్వారా మహిళలకు మేలు చేస్తున్నారని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డిని పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నందు ఈ భారీ చేరికలకు కారణమైన పోచారెడ్డి మహేష్ రెడ్డి, పవన్ కుమార్,బేరిపేటకు చెందిన యువనేత కె.వినోద్ కు తాము రుణపడి ఉన్నామని అన్నారు. ఎన్డీసీసీ బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ మా రాజయ్య ఆధ్వర్యంలో వందలాదిమంది యువత పార్టీలో చేరడం శుభసూచకం అని అన్నారు. ప్రజల ముంగిట పాలనకే సచివాలయం,వాలంటరీ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని తెలి పారు. రాష్ట్ర అభివృద్ధి జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమని కొన్నియాడారు. తిరుపతి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ, జగనన్న విద్యా దీవెన పథకంద్వారా ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు విద్యను అందించారని తెలిపారు. ఎన్నో కంపెనీలు రాష్ట్రానికి తీసుకు వచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా,రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య వివరాలను నమోదు చేసి, అవసరమైన వారందరికీవైద్యం అందిం చడంజరిగిం దన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్య వైద్య పరీక్షలను నిర్వహించి,మందులను ఉచితం గా అందజే యడం జరిగిందన్నారు దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటి వద్దకే వైద్యాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిం చారన్నారు. పార్టీ సీనియర్ నాయకులు కట్టా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ,అవ్వ తాతలు, వితంతువులు, వికలాంగులకు దేశం లోనే 3వేలు పెన్షన్ అందిస్తున్న ఏకైకరాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఈ ఘనత ఒక సీఎం జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. అనంతరం నాయుడుపేట మండల అధ్యక్షురాలు ధనలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పార్టీలో భారీ చేరికలు జరగడం శుభసూచకం అని అన్నారు. ఈకార్యక్రమానికి పెద్దన్న పాత్ర వహించిన కామిరెడ్డి రాజారెడ్డికి, ఆయన బావమరిది నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డికి ఈఘనత దక్కుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో నాయుడుపేట టౌన్ జెసిఎస్ కన్వీనర్ కుమార్,నాయు డుపేట మండలఅధ్యక్షుడు తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి,కౌన్సిలర్ పాపారెడ్డి చంద్రా రెడ్డి,నాయుడు పేట పట్టణ యువజన అధ్యక్షుడు పాలేటి నాగార్జున,కటకం జయరామయ్య,ఓజిలి మండల అధ్యక్షుడు పాదర్తి హరినాథ్ రెడ్డి,మొదలియార్ కార్పొ రేషన్ డైరెక్టర్ చెంచయ్య,నార్నేపాటి రవిశర్మ, కాలాగంధ సునీల్, సాదు మోహన్, తదితరులు పాల్గొన్నారు.

పేదల స్థలాలను కబ్జా చేయకుండా కాపాడండి

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : వట్రపాళ్యంలో కొంతమంది రియల్టర్లు అక్రమంగా స్థలం ను అక్రమించట గురించి భారతకమ్యూనిస్ట్ పార్టీ పట్టణసమితి అద్వర్యంలో ఈరోజు సూళ్లూరుపేట పురపాలక సంఘం కమిషనర్ గారికి విన్నతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా పట్టణ కార్యదర్శి ఆనందబాబు మాట్లాడుతూసూళ్లూరుపేట పట్టణంలో వట్రపాళ్యం ఫ్లట్ నెంబర్762నుండి765వరకూ ఉన్నా ప్లాట్ పక్కన ఉన్నా స్థలాన్ని కొంతమంది. రియల్టర్లు లు ఆస్థలం మీద ప్లాట్ వేసి అమ్ముకొవడానికి శుభ్రం చేయించారు దీనికి సంబంధించి కమిషనర్ గారికి తేలియపర్చడం జరిగింది ఆస్థలంని ప్రభుత్వం వారు స్వాదినం చెసుకోని పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వట్రపాళ్యం శాఖకార్యదర్శి తొండా ఆశోక్ బాబు, అనీల్, గణేష్,అబ్బార్ ,కాలేషా ,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ సోదరులచే రన్‌ఫర్ జీసస్

విశాలాంధ్ర - తడ : మండల కేంద్రమైన తడ లోని సెయింట్ జాన్స్ లూథరన్ చర్చి ఆధ్వర్యం లో శనివారం తడ , తడ కండ్రిగ లోని క్రిస్టియన్ సోదరులు పాస్టర్ జోయల్ వినీత్ అధ్యక్షతన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం ను సంఘ చైర్మన్ జాన్ శశి కుమార్ జండా ఊపి ప్రారభించారు . ఈ కార్యక్రమం శ్రీ సిటీ జీరో పాయింట్ నుండి ర్యాలీ గా తడ ,తడ కండ్రిగ పురవిధుల గుండా ప్రార్థనలు జరుపుతూ ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమం లో సంఘం లోని పిల్లలు పెద్దలు ,మహిళలు ,యువత ,సమీపం లోని చిలమత్తూరు లూథరన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆ భూమి ప్రభుత్వానికే చెబుతుంది : తోట కృష్ణయ్య

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరిలో త్రిభుని సెంటర్ నందుగల సర్వేనెంబర్ 227 /10 ఇది గవర్నమెంట్ స్థలం అని మొదట తరువాత కాళహస్తిరి ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ నాయుడు అనే అతనికి హక్కు ఉందని జిల్లా కలెక్టర్ హక్కు ఇచ్చినారని వారు వచ్చి ఇక్కడ ఆక్రమించడానికి ప్రయత్నం చేయడం జరిగినది తరువాత ఈ ఆర్డర్ ని శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు తోట కృష్ణయ్య చాలెంజ్ చేయడం జరిగింది త్వరలోనే ఆ భూమి ప్రభుత్వ భూమి అని రావడం జరుగుతుందని అధ్యక్షులు పాత్రికేయులకు తెలియజేయడమైనదఆల్ ఇండియా రాయల్ కాప్స్ అధ్యక్షురాలు అయినా శ్రీ బొల్లా. దేవి నాయుడు గారు మరియు వారి భర్త గారు అయినటువంటి సుప్రీంకోర్టు మరియు హైకోర్టులో సీనియర్ న్యాయవాది గారైన శ్రీ బొల్లా.బాలాజీ చేతుల మీదుగా ఆల్ ఇండియా రాయల్ కాప్స్ జనరల్ సెక్రెటరీగా నన్ను నియమించిన దానికి వారిరువుకి మనసారా నమస్కారాలు తెలియజేశారు.

చంద్రబాబు నాయుడిని కలిసిన టిఎన్‌ఎస్‌ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్

విశాలాంధ్ర -తిరుపతి: ప్రజాగళం పేరుతో రాష్ట్రమంతటా జరుగుతున్న బహిరంగ సభలో భాగంగా తిరుపతి పార్లమెంట్ శ్రీకాళహస్తి నియోజకవర్గం విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసి వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ అందజేయడం జరిగింది. వారు మాట్లాడుతూ తిరుపతి పార్లమెంట్ ఏడు నియోజకవర్గాల్లో ఎన్డీఏ కూటమిలో భాగంగా అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి టిఎన్ఎస్ఎఫ్ కమిటీ ఎల్లవేళలా పనిచేస్తుందని అదేవిధంగా ప్రతి ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో విద్యార్థి యువతకు ఉమ్మడి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్క యువత విద్యార్థి ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని వివరిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అవుతానే విద్యార్థి యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని నిరుద్యోగులు లేని రాష్ట్రంగా ఈ ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి పదంలో నడిపిస్తారని విద్యార్థి యువతలకు వివరిస్తున్నామని చంద్రబాబు నాయుడు గారికి చెప్పడం జరిగింది.

శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద అన్నదానం

విశాలాంధ్ర కార్వేటినగరం : కార్వేటి నగరంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో శనివారం నడింపల్లి యువరాజు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు టీటీడీ ఆలయ అధికారి సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలి

- తుడా ఛైర్మెన్, చంద్రగిరి నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : రాష్ట్రానికి మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలనే విశ్వాసం ప్రజల్లో బలంగా నాటుకుపోయిందని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు . శనివారం స్థానిక పట్టణంలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో వైకాపా నాయకులు, కార్యకర్తలతో మోహిత్ రెడ్డిఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అనేక సంక్షేమ పథకాలను అందజేశారన్నారు. సామాజిక న్యాయం వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో జరిగిందన్నారు. విద్య, వైద్యంకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ యువత, ప్రజల బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారని , రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు, వైయస్సార్ రైతు భరోసాతో రైతులకు వెన్నుముకలా నిలిచారన్నారు. అన్ని వర్గాల వారికి అర్హతే ప్రామాణి కంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఎన్నికల సమీపిస్తున్నాయని, ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు నాయకులు, కార్యకర్తలు కలసి కట్టుగా పని చేయాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు.. ప్రభుత్వ పరంగానే కాదు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వ్యక్తిగతంగా కూడా ప్రజలకు సేవ చేశారని గుర్తు చేశారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనకు తండ్రియే కాకుండా రాజకీయ గురువు అని పేర్కొన్నారు. తన తండ్రి కార్యకర్త స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదగడం ఆశామాషీ కాదన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రజల నమ్మకాన్ని చూరగొన్నారని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ.. అందరి ఆదరాభిమానాలను చూరగొంటానని స్పష్టం చేశారు. సొంత నిధులతో నూతన వధూవరులకు పెళ్లి కానుకలు, పండగలకు కానుకలు. ముస్లింలకు రంజాన్ తోఫా, క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు అందించి ఆత్మీయతను కనబరిచారన్నారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని . తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజలతో మమేకమవు తానని, సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో బూత్ కమిటీలు కూడా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీలో కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - తడ : ప్రజా పంపిణీ వ్యవస్థలో పనిచేసే రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు ఎన్నికల కోడ్ పరిధిలోకి వస్తారని తడ మండల తాసీల్దార్ సయ్యద్ ఇక్బాల్ అన్నారు. శనివారము తడ తాసిల్దార్ కార్యాలయ ఆవరణం లో నిర్వహించిన మండలస్థాయి డీలర్లు, ఎండీయూ ఆపరేటర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ, కోడ్‌కు విరుద్ధంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా, ఓటర్లను ప్రభావితం చేస్తున్నట్టు తెలిసినా చట్టప్రకారం చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల నిబంధనలు, నియమావళిని వివరించారు. ప్రభుత్వం తరపున పౌర సరఫరాల విభాగం ఆధ్వర్యంలో ప్రజలకు నిత్యావసరా లు అందించే రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు కూడా ప్రభుత్వ ప్రతినిధులుగానే చట్టం పరిగణిస్తుందని స్పష్టం చేశారు. పౌర సరఫరా చేసే వాహనా లకు రాష్ట్ర, కేంద్ర నాయకుల ఫోటోలు వుంటే తొలగించాలని అన్నా రు. డీలర్లు, వారి సంబంధీకులు, ఎండీయూ ఆపరేటర్లు ఏ రాజకీ య పార్టీకి అనుకూలంగా గానీ, వ్యతిరేకంగా గానీ ప్రచారం చేయడం నిషేధమన్నారు ఈ కార్యక్రమం లో మండలం లోని రేషన్ డీలర్లు, ఎం డీ యు ఆపరేటర్లు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ దాస ఆంజనేయ స్వామి మహా కుంభాభిషేక మహెూత్సవంలో తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం మిట్టపాళ్యం గ్రామంలో కొలువుదీరిన శ్రీ శ్రీ దాస ఆంజనేయ స్వామి మహా కుంభాభిషేక మహెూత్సవానికి తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు. ఆలయానికి విచ్చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పూజలు అనంతరం చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. సీఎం జగన్ మళ్లీ సీఎం కావాలని, సంక్షేమ పథకాలు నిర్విఘ్నంగా కొనసాగి ప్రజల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆంజనేయ స్వామిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఆంజనేయ స్వామిని దర్శించి ఆయన కృపా కటాక్షాలు పొందాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలను కోరారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెంట ఎంపిపి హేమేంద్ర కుమార్ రెడ్డి, శ్రీధర్ వర్మ , అంజి స్థపతి, కొత్త పాటి హరిప్రసాద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రేషన్ డోర్ డెలివరీకి మాత్రమే మొబైల్ వాహనాన్ని వినియోగించాలి

- రేషన్ డీలర్ల సమావేశంలో సత్యవేడు తహసిల్దారు రామాంజనేయులు

విశాలాంధ్ర- సత్యవేడు: రేషన్ డోర్ డెలివరీ మాత్రమే ప్రజా పంపిణీ మొబైల్ వాహనాన్ని వినియోగించాలని సత్యవేడు తహసిల్దార్, సహాయ ఎన్నికల అధికారి రామాంజనేయులు స్పష్టం చేశారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఆమలపై రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా తహసిల్దారు రామాంజనేయులు మాట్లాడుతూ రేషన్ డోర్ డెలివరీ తప్ప మరే ఇతర పనులకు మొబైల్ వాహనాన్ని వినియోగించరాదన్నారు. మొబైల్ వాహనంపై ముఖ్యమంత్రి ఫోటో ఉంటే స్టిక్కర్తో కవర్ చేయాలి అన్నారు. దీంతోపాటు రేషన్ దుకాణాల వద్ద, పెట్రోల్ బంకుల వద్ద, వంట గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాల వద్ద ముఖ్యమైన నాయకుల చిత్రాలు ఉన్నట్లయితే వాటిని తొలగించడం కానీ, పూర్తిగా కవర్ చేయడం గాని జరగాలన్నారు.10 కేజీల పిపి బ్యాగులు ఎమ్మెల్యే పాయింట్లు వద్ద గాని,రేషన్ షాపుల వద్ద గాని ఉంటే ఎట్టి పరిస్థితులలో వాటిని పంపిణీ చేయకూడదు అన్నారు. అలాగే రాజకీయ పార్టీని కీర్తిస్తూ ఉన్న ఆడియో సందేశాన్ని ఎండియు ద్వారా గాని, రేషన్ దుకాణ,ఎల్పిజి ఏజెన్సీ, ఎమ్మెల్యే పాయింటు ద్వారా గాని, పెట్రోల్ బంక్ ద్వారా గాని ప్రసారం చేయడానికి వీలు లేదన్నారు. దీంతోపాటు రేషన్ డీలర్లు, మొబైల్ వాహ నాల ఆపరేటర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే కోడ్ ఉల్లంఘన అవుతుంది అన్నారు.ఎన్నికల కమిషన్ జారీ చేసిన ప్రవర్తన నియమాల్ని తప్పకుండా పాటించాలని, లేనిపక్షంలో తీవ్రమైన చర్యలు ఉంటుంద న్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డిటి రవిచంద్ర బాబు,సీనియర్ అసిస్టెంట్ సురేష్, పలువురు రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళ మృత దేహానికి పోలీసులచే అంత్యక్రియలు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : పేద మహిళ మృత దేహానికి పోలీసులే అంత్యక్రియలు జరిపిం చారు వరదయ్యపాలెం మండల కేంద్రం లో కాళీ వాటర్ డబ్బాలు. ప్లాస్టిక్ పేపర్లు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న పవన్ నాగరాణి దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఊరు శివర్లో ఉన్న శివాలయం వద్ద చెట్టు దగ్గరే ఉండేవారు. శుక్రవారం సాయంత్రం 3 గంటల సమయం లో పక్కనే ఉన్న చెరువు లో మునిగేందుకు వెళ్లి ప్రమాదశాత్తు నాగరాణి (40) మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీస్ లు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్య వేడు ప్రభుత్వ ఆసుపత్రి తరలిం చారు. మృతు రాలైన నాగరాణి భర్త పేదవాడు కావడంతో వరదయ్య పాలెం పోలీస్ లే దగ్గరుండి ఆమె అంత్యక్రియలను పూర్తి చేశారు. కార్యక్రమంలో ఎస్సై ప్రతాప్. ఏ ఎస్ ఐ షణ్ముగం. పోలీసు సిబ్బంది. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అంజిమేడు వైసీపీ ఎంపీటీసీ టీడీపీలో చేరిక

- అదే బాటలో 73 దళిత కుటుంబాలు

విశాలాంధ్ర-ఏర్పేడు: ఏర్పేడు మండలం అంజిమేడు ప్రాదేశిక సభ్యులు ఎంపీటీసీ బొడుగు శ్రీనివాసులు యాదవ్ వైసీపీ నుంచి శనివారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ యువ నాయకులు కన్నలిమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అంజిమేడు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అంజిమేడు ఎంపీటీసీ టీడీపీలో చేరారు .ఆయనకు శ్రీకాళహస్తి నియోజకవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. అలాగే కన్నలి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అంజిమేడు దళితవాడకు చెందిన 73 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరందరికీ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆహ్వానించారు. మొదటగా బొజ్జల సుధీర్ రెడ్డిని అంజిమేడు గ్రామ శివారు నుంచి మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చుకుంటూ కన్నలి మోహన్ రెడ్డి ఇంటికి చేరుకున్నారు .అక్కడ కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కాగా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాట్లాడుతూ... శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఫోర్జరీ సంతకాలతో కూడిన ఇంటి పట్టాలను అసంతృప్తి నేతలకు అందిస్తున్నారన్నారు. వైసీపీలో అసంతృప్తిగా ఉన్న నాయకులు, కార్యకర్తలను మభ్యపెట్టడానికి ఎమ్మెల్యే ఒక ప్రణాళికను రచించారని చెప్పారు. ఆ ప్రణాళిక ప్రకారమే అసంతృప్తిగా ఉన్న నేతలకు కార్యకర్తలకు గతంలో నియోజకవర్గంలో పనిచేసిన తహసీల్దార్ల ఫోర్జరీ సంతకాలతో ఇంటి పట్టాలను తయారు చేసి అందిస్తున్నారన్నారు. ఇవన్నీ బూటకపు నాటకాలని అసంతృప్తి నేతలు గుర్తించాలన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఏ గ్రామానికి వెళ్లిన తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో నిర్మించిన సిమెంట్ రోడ్లు, కట్టిన పంచాయతీ భవనాలు, నీళ్ల ట్యాంకులే కనిపిస్తున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక శాసనసభ్యులు నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదని ఎద్దేవా చేశారు. ఎంతసేపు ఇసుకను దోపిడీ చేసి భూకబ్జాలకు పాల్పడి అక్రమ సంపాదనే ధ్యేయంగా వైసీపీ నేతలు పనిచేశారని మండిపడ్డారు. టీడీపి శ్రేణులు ఐకమత్యంగా ఉండి శ్రీకాళహస్తి నుంచి రావణాసురుడుని సాగనంపాలన్నారు. శ్రీకాళహస్తిలో మళ్లీ గోపాల్ అన్న పాలన రావాలంటే ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు జడ్పీటీసీ సభ్యులు తిరుమలయ్య , శ్రీకాళహస్తి జడ్పీటీసీ సభ్యులు వెంకటసుబ్బారెడ్డి, అంజిమేడు ఎంపీటీసీ శ్రీనివాసులు యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు ధనుంజయులు నాయుడు, మోహన్ నాయుడు, నాగరాజు నాయుడు, మోహన్ రెడ్డి, చెవిరెడ్డి గోపాల్ రెడ్డి, శివాజీ రెడ్డి ,అశ్వద్ధామ, కుక్క శంకరయ్య, మోరతోటి సాంబయ్య, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో బీసీ డిక్లరేషన్ వరం లాంటిది

విశాలాంధ్ర-వెదురుకుప్పం: టిడిపి ప్రవేశపెట్టిన బిసి డిక్లరేషన్ ఒక వరం లాంటిదని గంగాధర నెల్లూరు టిడిపి అభ్యర్థి డా వి. ఎం.థామస్ అన్నారు.శనివారం మండల కేంద్రం లోని టిడిపి పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విదంగా బిసిలకు టిడిపి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.ఈ క్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్‌లో పది సూత్రాలును బీసీ సోదరులకు తెలియజేయడం జరిగింది .50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ పింఛన్ మంజూరు, బీసీ సబ్‌ప్లాన్ ప్రవేశపెడుతుందన్నారు.కింద ఐదు సంవత్సరాల్లో రూ. 1.50లక్షల కోట్లు ఖర్చు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలుకు చట్టపరమైన చర్యలు తీసుకోలేదన్నారు. వైఎస్సార్‌సీపీ బీసీలకు తగ్గించిన రిజర్వేషన్ తిరిగి అమలు చేస్తూ బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం అలాగే ఎస్సీ, ఎస్టీలకు ఎలాగైతే రాజ్యాంగ రక్షణ చట్టం ఉందో అదే విధంగా బీసీలకు కూడా రక్షణ చట్టం కల్పించే బాధ్యత టిడిపి తీసుకుంటుందన్నారు.షరతులు లేని విధంగా విదేశీ విద్యావకాశాలు కల్పన,చంద్రన్న బీమా కింద పేదలకు రూ. 10 లక్షలు అందజేత, బీసీలందరికీ చంద్రన్న పెళ్లికానుక లక్ష రూపాయలు, శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు అందజేత వంటి ఈ పది సూత్రాలు అమల్లోకి వస్తాయన్నారు. నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి థామస్ గెలుపే లక్ష్యంగా, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చెయ్యడమే విధి గా సైనికుల్లా పనిచేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోకనాథ రెడ్డి,కార్యదర్శి నరసింహులు,మోహన్ మురళి,కోలా జయచంద్ర,మరకాలకుప్పం సుధాకర్,బాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బంగారు తిరుచ్చి వాహనంపై ఊరేగుతూ

భక్తులకు దర్శనం ఇచ్చిన కళ్యాణ వెంకన్న

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో శ్రీలక్ష్మి భూదేవి సమేత స్వామి బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమి చ్చారు. ఆలయ అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను అధిష్టింప చేసి ప్రత్యేక అలంకరణ గావించారు. అనంతరం భూదేవి సమేత కల్యాణ వెంకన్న స్వామిని బంగారు తిరుచ్చి వాహనంపై కొలువదీర్చి ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు. ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి,, ఏ ఈ ఓ యమ్‌గోపీనాథ్ ,టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, అర్చకులు డి వి మురళి కృష్ణమాచార్యులు స్వామీ, రవి చంద్రన్ స్వామీ అధ్యాపక, నల్లూరి విష్ణు మూర్తి స్వామీ పరిచారిక, టెంపుల్ సెక్యూరిటీ మరియు ఆలయ సిబ్బంది.

మోకాళ్లపై వెళ్లి మొక్కులు తీర్చుకున్న టీడీపీ నేత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని... టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి శాసనసభ్యులుగా గెలవాలని వేడుకుంటూ శ్రీకాళహస్తి పురపాలక సంఘం 24వ వార్డు మాజీ కౌన్సిలరు బీమాల మునికృష్ణ అనే టీడీపీ నేత, ఆయన మిత్రబృందం శనివారం వేయిలింగాల కోనలో వెలసిన సహస్రలింగేశ్వరుని మెట్ల మార్గంలో మోకాళ్లపై వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా మోకాళ్లపై వెళ్లి సహస్రలింగేశ్వరుని దర్శించుకున్న బీమాల మునికృష్ణను పలువురు అభినందించారు.

ఆర్.కె. అబాకస్ మెగా సమ్మర్ క్యాంప్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక బైరాగిపట్టెడ ఆర్చి సమీపంలో నూతనంగా ప్రారంభించిన "వీక్ష ద స్కూల్" నందు ఆర్.కె.అబాకస్ మెగా సమ్మర్ క్యాంప్ వాల్ పోస్టర్స్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.కె. అబాకస్ ఫౌండర్ డాక్టర్ తాతిరెడ్డి రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వేసవి కాలాన్ని వృథా చేయకుండా గణితంపైన అవగాహనను, అబాకస్ శిక్షణలో మెళకువలను నేర్చుకుని, గణితం అంటే భయాన్ని వీడి, గణితంపైన పట్టు సాధించి, భవిష్యత్తులో వచ్చు చాలా రకాల కాంపిటేటివ్ పరీక్షలను అత్యంత సులభంగా రాయటానికి అబాకస్ ముఖ్యమని తెలిపారు. అబాకస్ విద్య గురి చూసి ర్యాంకులను పట్టే విలువిద్య లాంటిదని, ఈ విద్య ద్వారా సైనిక్, నవోదయ, బ్యాంకు తదితర కాంపిటేటివ్ పరీక్షలకు కష్టపడకుండా గణితంపై పట్టుతో సాధించవచ్చునని ఎస్వీ ఐటిఐ డైరెక్టర్ ఓమ్ ప్రకాష్ రెడ్డి తెలిపారు. అత్యంత నిపుణుల చేత సమ్మర్‌లో విద్యార్థులలో ఉన్నటువంటి నైపుణ్యాలను వెలికితీయడానికి ఈ ఆర్.కె.అబాకస్ మెగా సమ్మర్ క్యాంప్ ఉపయోగపడుతుందని ఎల్.వి.ప్రేమానంద రెడ్డి తెలిపారు. అబాకస్ క్యాంపు ద్వారా మేథోసంపత్తితో పాటు మానసిక, సృజనాత్మక, శారీరక ఉల్లాసాన్ని కలిగించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాను కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నమయ్య డాన్స్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ శ్రీరామ్ బాబు తెలిపారు. ఈ అవిష్కరణలో భవిష్య అకాడమి డైరెక్టర్ వి.వాసుదేవ రెడ్డి, రాజేష్ రెడ్డి, మ్యాథ్స్ టీచర్ బన గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఆర్.కె. అబాకస్ సంస్థ డైరెక్టర్ ఆర్.కె.విమలారెడ్డి మాట్లాడుతూ ఎం.ఆర్.పల్లి మెయిన్ బ్రాంచి, అన్నారావు సర్కిల్ నందు ఉన్న బ్రాంచులలో కూడా మెగా సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిని ప్రతి ఒక్క విద్యార్థి వారి భవిష్యత్ దృష్ట్యా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొదటి బ్యాచ్ ఏప్రిల్ 5వ తేదిన, 2వ బ్యాచ్ ఏప్రిల్ 14న, 3వ బ్యాచ్ ఏప్రిల్ 24న, 4వ బ్యాచ్ మే నెల 1వ తేదిన, 5వ బ్యాచ్ మే నెల 10వ తేదిన ప్రారంభమవుతుందని చెప్పారు. మరిన్ని వివరాలకు 99895 00074, 73865 02450, 83319 38339 నెంబర్లను సంప్రదించవచ్చునని తెలిపారు.

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పోతుగుంట విజయబాబు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పార్టీ అధిష్టానంచే నియమితులైన సందర్భంగా పోతుగుంట విజయ్ బాబును శనివారం పుత్తూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన అభిమానులు గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ్ బాబు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పనిచేస్తామన్నారు. అలాగే రానున్న ఎన్నికల్లో నగరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి తమ సాయశక్తులా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్ర మంలో మదుసూధన రాజు, నర్రా బాలాజీనాయుడు, బాబు రాయల్, రవి యాదవ్, పరంధామ్, వంశీ, పోతుగుంట రమేష్ బాబు, అప్పయ్య, మణికంఠన్, కోదండపాణి, చంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏకె ఎంఆర్‌పిఎస్ మద్దతు

విశాలాంధ్ర -చిత్తూరు : సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి బిజెపి జనసేన కూటమికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పీ ఎస్) వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ మద్దతు ఇస్తున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ మాదిగ తెలిపారు. చిత్తూరు ప్రెస్ క్లబ్లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ పై ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ అమలు చేయడంలో వైసీపీ ప్రభుత్వం మాట తప్పిందని ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ లో జరిగిన సభలో వర్గీకరణకు సుముఖంగా ఉన్నట్లు చెప్పడం శుభపరిణామం అన్నారు. చంద్రబాబు సైతం వర్గీకరణ పై ఇటీవలే మాట్లాడారని తెలిపారు. మాదిగల విశ్వరూప సభకు ఈనెల 30న గుంటూరులో అనుమతి ఇవ్వాలని కోరగా రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరి ంచడం బాధాకరమన్నారు. వైసిపి ప్రభుత్వానికి మాదిగల సత్తా ఏమిటో రానున్న ఎన్ని కల్లో చూపిస్తామని అల్టిమేటం జారీ చేశారు. ఏప్రిల్ 7న గ్రామస్థాయి నుంచి మాదిగల సమావేశాలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్ రాజకుమార్, రాష్ట్ర నాయకులు అనిల్ కుమార్, మురళి, పలమనేర్ ఇంచార్జ్ వెంకటాచలం, పుంగనూరు ఇంచార్జ్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో విద్యార్థులకు మానసికోల్లాసం, శారీరక ధృఢత్వం సాధ్యం

-బి.సి నాగరాజు

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో వారం రోజులుగా జరుగుచున్న వార్షిక క్రీడోత్సవాల ముగింపు సమావేశానికి బి.సి.ఎన్ విద్యాసంస్థల అధినేత ఈ సందర్భంగా బి.సి నాగరాజ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు . ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వాన్ని పెంపొందింప జేసి ఆరోగ్యాన్నిస్తాయని అన్నారు. గెలుపోటములు రెండు సమానంగా స్వీకరించాలని విద్యార్థులకు సూచించారు. యువత క్రీడల్లో రాణిస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చుని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. క్రీడల ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, క్రీడలు వల్ల స్నేహబంధం, నాయకత్వ లక్షణాలు బలపడుతాయని సూచించారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. క్రీడాకారులుగా మీరు సాధించిన ప్రతి విజయం ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. అదేవిధంగా క్రీడాకారులను ప్రోత్సాహించి సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాల్సిన భాధ్యతలు ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ క్రీడా పోటీలు, ఫుట్ బాల్, క్రికెట్, బాస్కెట్ బాల్, టెన్నిస్, వాలీ బాల్, టేబుల్ టెన్నిస్ , చెస్ , క్యారమ్స్, కబాడీ, రన్నింగ్ రేస్ లలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మరియు అధ్యాపకులకు కళాశాల చైర్మన్ బి.సి నాగరాజ్ వైస్- చైర్మెన్ డా .సునీల్ రాజ్ , సీఈఓ సాగరాజ్ , ప్రిన్సిపాల్ డా.సుధాకర బాబు గారు వైస్-ప్రిన్సిపాల్ డా .బాస్కరన్, ఫీజికల్ డైరెక్టర్ సతీష్, ట్రోపీలు,సర్టిఫికెట్స్ అందజేశారు .ఈ కార్యక్రమములో వివిధ విభాగిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం నిల్వ ఉంచిన వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర- చిత్తూరు: మామిడి తోటలో అక్రమంగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యం బాక్సులను నిల్వ ఉంచిన వ్యక్తి ని అరెస్ట్ చేసి సుమారు 35 వేల రూపాయలు విలువచేసే మద్యం బాక్స్నను స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూరు పోలీసులు తెలిపారు. చిత్తూరు రూరల్ మండలం ముత్తుకూరు చెందిన రమేష్ నాయుడు అనే వ్యక్తి గ్రామ సమీపంలోని మామిడి తోటలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యం బాక్సులను దాచి ఉంచినట్లు సమాచారం రావడంతో, శనివారం దాడులు నిర్వహించి మామిడి తోటలో నిల్వ ఉంచిన మద్యం బాక్సులను స్వాధీనం చేసుకుని అతన్ని అరెస్ట్ చేసి నట్లు తెలిపారు.

జగన్ ఓ అహంకారి.. ఓ విధ్వంసకారుడు

టీడీపీది సంక్షేమం... వైసీపీది సంక్షోభం -ఏపీని రాతియుగం నుంచి స్వర్ణయుగంలోకి తెస్తాం -నారా చంద్రబాబునాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: "జగన్ ఓ అహంకారి. ఓ విధ్వంసకారుడు. ఓ అవినీతి పరుడు. ఓ సైకో. ఏపీని సర్వనాశనం చేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ఓటమి ఖాయం. టీడీపీది సంక్షేమం. వైసీపీది సంక్షోభం. టీడీపీ హయాంలో 19.15శాతం సంక్షేమ పథకాలు అమలు చేశాం. జగన్ కేవలం 15.8శాతం సంక్షేమ పథకాలు అమలు చేశారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపిస్తే ఏపీని రాతియుగం నుంచి స్వర్ణయుగంలోకి తీసుకువస్తా. అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా"నని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణం భేరివారిమండపం వద్ద శనివారం సాయంత్రం 'ప్రజాగళం' సభ నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి చంద్రబాబునాయుడు ప్రసంగించారు. శ్రీకాళహస్తిలో తాను ఎన్నో సభల్లో పాల్గొన్నానని ఇంతజనం ఎన్నడూ రాలేదన్నారు. ఇది మార్పుకు సంకేతంగా తాను భావిస్తున్నానని చంద్రబాబు అన్నారు. ఏపీలో ఎన్డీఏ కూటమిని గెలిపిస్తే తాను చోదకునిగా ఉంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు. జగన్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారన్నారు. పోలీసు రాజ్యం నడిపిస్తూ ప్రశ్నించే ప్రతి ఒక్కరిపై అక్రమ కేసులు పెట్టించారన్నారు. చివరకు తనను కూడా వదలలేదన్నారు. ఎన్నికల వేళ అయినా అధికారులు నిష్పక్షపాతంగా పని చేయాలని చంద్రబాబు హితవు పలికారు. విశాఖ, చెన్నై, బెంగళూరు కారిడార్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతం అభివృద్ధి చేస్తామన్నారు. ఇక శ్రీకాళహస్తి, తిరుపతి, కాణిపాకం ప్రాంతాలను టూరిజం హబ్ గా మార్చి అభివృద్ధి చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. బాబు వస్తే పెట్టుబడులు, పెట్టుబడిదారులు రాష్ట్రానికి వస్తారని జగన్ పాలనలో పరిశ్రమలన్నీ పారిపోయాయన్నారు. ఎన్టీఆర్ హయాంలో మూడు సార్లు డీయస్సీ నిర్వహించగా తన హయాంలో ఎనిమిది పర్యాయాలు డీయస్సీ నిర్వహించినట్లు చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తనను ముఖ్యమంత్రిని చేస్తే మొదటి సంతకం మెగా డీయస్సీపై పెడతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. 2029 నాటికి దేశంలోనే ఏపీని అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలపడమే తన లక్ష్యమన్నారు. నదులు అనుసంధానం చేసి వ్యవసాయం ప్రగతి పథంలో నడిచే విధంగా చేస్తామన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచి వారి బతుకులు బాగు చేస్తామన్నారు. జగన్ పాలనలో ప్రజల తలసరి ఆదాయం పూర్తిగా పడి పోయిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అమలు చేస్తున్న నవరత్నాలు ఓ మోసమన్నారు. మద్యపాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. అదే మద్యం తాకట్టు పెట్టి రూ.,25వేల కోట్లు అప్పు తెచ్చిన ఘనత జగన్ ది అన్నారు. ఇపుడు మళ్లీ తాగుబోతుల ఎద్దడి ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి రూ.న25వేలు అప్పు చేశారన్నారు. జగన్ తన ఐదేళ్ల పాలనలో రూ.13లక్షల కోట్లు అప్పు చేసి... రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. జగన్ పాలనలో పేదల బతుకు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. జగన్ కాలనీల పేరుతో అధికార పార్టీ నేతలు దోచుకుతిన్నారని చంద్రబాబు ఆరోపించారు. పేదలకు ఇళ్లు కట్టిస్తామని జగన్ మోసం చేశారన్నారు. తాను ముఖ్యమంత్రి అయితే ప్రతి పేదకు సొంతింటి కల నెరవేరుస్తానన్నారు. ఇక పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను జగన్ ఉద్దేశ్య పూర్వకంగా మూయించేశారన్నారు. అదే తమిళనాడులో ప్రభుత్వం మారినా అమ్మ క్యాంటీన్లు నిర్వహిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. జగన్ ను ప్రజలు ఎవరూ నమ్మ వద్దన్నారు. కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదితే మునిగి పోవడం ఖాయమని... జగన్ నమ్మినా అలాగే మునిగి పోతారని చంద్రబాబు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో జగన్ ఓటమి ఖరారై పోయిందన్నారు. అందుకే ఎన్డీఏ కూటమిపై జగన్ లేని పోని విమర్శలు చేస్తున్నారన్నారు. గత ఎన్నికల సందర్భంగా బాబాయి (వివేకానందరెడ్డి)ని చంపించి... తమపై నెపం నెట్టడంతో పాటు కోడి కత్తి డ్రామా ఆడి లబ్ది పొందారన్నారు. ఈ ఎన్నికల్లో కూడా గెలవడానికి జగన్ కొత్త నాటకాలు ఆడుతున్నారని... ప్రజలు ఎవరూ ఆయన్ను నమ్మవద్దన్నారు. ఎన్డీఏ కూటమిని గెలిపించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి సహకరించాలని ప్రజలకు చంద్రబాబునాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ సభలో బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీనాయుడు, సత్రవాడ మునిరామయ్య, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా, బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డి పాల్గొన్నారు.

గూడూరు ప్రభావతమ్మకు చంద్రబాబు ఓదార్పు

విశాలాంధ్ర - నాయుడుపేట రూరల్ : నాయుడుపేట మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు శనివారం నాయుడుపేటలో పరామర్శించారు. ప్రజాగళం ప్రచారసభలో పాల్గొనడానికి హెలికాప్టర్లో నాయుడుపేట ఏ ఎల్ సీఎం గ్రౌండ్లో గ్రౌండ్ వద్దకు చంద్రబాబు చేరుకున్నారు. ఆయన రాక కొరకు వేచి ఉన్న ఉమ్మడి నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు క్రీస్తు శేషులు గూడూరు రఘునాథ్ రెడ్డి సతీమణి ప్రభావతమ్మ ఆమె కుమారుడు గూడూరు సుధీర్ రెడ్డి ని చంద్రబాబు ప్రత్యేకంగా గుర్తించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా గూడూరు రఘునాథరెడ్డి కుటుంబానికి అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

కోటలో ఘనంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

విశాలాంధ్ర-కోట:- కోటలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేవీసీ పాస్టర్స్ అండ్ లీడర్స్ అసోసియేషన్ చైర్మన్ దినకర్ బాబు మాట్లాడుతూ ఏసుక్రీస్తు మానవాళికోసం శిలువపై ప్రాణ త్యాగం చేశారని ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కోరారు.కె వి సి పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నోవా బాబు మాట్లాడుతూ కోట,వాకాడు, చిట్టమూరు మండల చెందిన క్రైస్తవులు సోదరులు ఐకమత్యంగా ప్రతి సంవత్సరం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహనందం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కోట,వాకాడు చిట్టమూరు మండలాలకు చెందిన క్రిస్టియన్ సోదరులు,పాస్టర్లు పాల్గొన్నారు.

బాలికల సైనిక్ స్కూల్ ఫలితాలోనూ

విశ్వం విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర- తిరుపతి: విడుదలైన కిట్టూరు బాలికల సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విశ్వం చిన్నారులు వంశిత శ్రీ, మనోజ్ఞ భాయ్, సోనిక, ధర్శిణి శ్రీ,నిత్య శ్రీ,వర్షిణి ఎంపిక అయారు అని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల అధినేత డా.ఎయన్. విశ్వ నాథ రెడ్డి తెలిపారు. ఆల్ ఇండియా సైనిక్ ప్రవేశ పరీక్ష ఫలితాలలోను జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులతో, అత్యధిక మార్కులతో విశ్వం చిన్నారులు ఎంపిక అవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత 34 సంవత్సరాలుగా జాతీయ స్థాయి లో జరిగే సైనిక్,నవోదయ,మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలలో తమ సంస్థ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు డా.ఎయన్. విశ్వ నాథ రెడ్డి తెలిపారు. ఎంపికైన చిన్నారులను విద్య సంస్థల కరస్పాండెంట్ యన్.తులసి విశ్వనాథ్ మరియు అకాడమిక్ డైరెక్టర్ యన్.విశ్వ చందన్ రెడ్డి అభినందించారు.

రాబోయే ఎన్నికలలో

నా కుమార్తెను గెలిపించండి:కురుగొండ్ల

విశాలాంధ్ర - బాలాయపల్లి : రాబోయే ఎన్నికలలో వెంకటగిరి అసెంబ్లీ తెలుగుదేశం అభ్యర్థి గా పోటీ చేస్తున్న తన కుమార్తె కురుగొండ్ల లక్ష్మీ సాయి ప్రియ ను గెలిపించాలని వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కోరారు.మీ సమస్యలు నా సమస్యలుగా భావించి మీకు అండగా ఉండి పరిష్కారం చేస్తాను అన్నారు.శనివారం మండలంలోని భైరవరం గ్రామం లో ఎన్నికల ప్రచారం మాజీ గ్రామ సర్పంచ్ దాసరి రాజగోపాల్ నాయు డు,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ దాసరి ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ వెంకటగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నా కుమార్తె కురుగొండ్ల. లక్ష్మీ సాయి ప్రియని గెలిపించాలని కోరారు. ఈకార్య క్రమంలో క్లస్టర్ ఇంచార్జి సత్యం నాయుడు, మండల ప్రధాన కార్య దర్శి కూను శ్రీహరి, నల్లబోతుల మురళి, దాసరి రాజగోపాల్ నాయు డు, దాసరి ప్రభాకర్ నాయుడు, తెలుగు యువత అధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు, నియోజకవర్గం గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ల వెంక టేష్ గౌడ్, జడపల్లి కోటేశ్వరరావు గౌడ్,మద్దూరు కృష్ణ, చిత్తూరు ఈశ్వరయ్య ఎస్సి సెల్ అధ్యక్షులు రాపూరు శ్రీనివాసులు, రమేష్ నాయుడు పాల్గొన్నారు.

ఏనుగుల దాడిలో పాడి ఆవు మృతి

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం అన్నెమ్మ గారిపల్లిలోని పంట పొలాల్లో ఒంటరి ఏనుగు దాడి చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. అంతే కాకుండా గ్రామములోని ఎం. వెంకటరమణకు చెందిన పశువుల పాకలో కట్టిన ఆవులపై దాడి చేసినటు ఆ దాడిలో సూలుకు వచ్చిన ఒక పాడి ఆవు మృతి చెందిన ట్లు ,దీని విలువ లక్ష రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. మిగిలిన 5 ఆవులు అడవిలోకి పారిపోయినట్లు సమాచారం. రైతు మాట్లాడుతూ తరచూ మా గ్రామ పరిధిలోని పంట పొలాల పైన ఏనుగు దాడులు చేస్తూనే ఉన్నాయి. అలాగే మేము అధికారులకు ఏనుగుల బారి నుండి మా పంట పొలాల అలాగే గ్రామస్తులకు రక్షణ కల్పించాలని అనేకసార్లు అధికారులకు విన్నవించుకున్నా అధికారులు అలా వచ్చి ఇలా వెళ్తున్నారు తప్ప న్యాయం చేసిన సందర్భం లేదని వాపోయారు. ఇకనైనా స్పందించి అధికారులు ప్రభుత్వము ఏనుగుల భారీ నుండి కాపాడాలని కోరుతున్నారు.

బీసీలందరూ తెలుగుదేశం వెంటే

టిడిపి గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : బీసీ కులాలకు చెందిన కుటుంబాలన్నీ తెలుగుదేశం పార్టీ వెంటే ఉన్నారని నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. జయహో బిసి , టిడిపి క్లస్టర్ ఇన్చార్జి , యూనిట్ ఇన్చార్జి లతో సమావేశంలో భాగంగా గంగాధరనెల్లూరులో శనివారం మండల టిడిపి అధ్యక్షుడు స్వామిదాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలోనే బీసీ కులాల చేతివృత్తులతోపాటు వారి ఆర్థిక పురోభివృద్ధికి నాంది పలికారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం బీసీల కోసం 24శాతం రిజర్వేషన్ కల్పిస్తామని పేర్కొంటే , మాజీ సీఎం చంద్రబాబు నాయుడు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 34శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పారంటే బీసీలపై ఎంత గౌరవం ఉందో ఇట్టే అర్థమవుతుందన్నారు. ఈ సమావేశంలో పొన్న యుగంధర్ శ్రీధర్ యాదవ్, జ్యోతి యాదవ్, కృష్ణమ్మ నాయుడు,దేవసుందరం, వెంకటేష్, రవి ప్రకాష్, ఇందిరమ్మ, నియాజ్అలీ, సురేష్, మునిరాజుయాదవ్, శరవణ కుమార్ పాల్గొన్నారు.

ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలి

పట్టణంలో ఓటు అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - గూడూరు : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అసెంబ్లీ, లోక్ సభ సాధారణ ఎన్నికలలో భాగంగా గూడూరు పట్టణంలోని డివిజన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమన్ని ఓటర్లకు అవగాహన కల్పించే విధంగా స్వీప్ (సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్) అనే కార్యక్రమం స్థానిక ఆర్డీఓ కార్యాలయం నుండి భారీ ర్యాలీని చేపట్టారు. గడియారం స్థంభం కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. టవర్ క్లాక్ కూడలి వద్ద ఆర్డీఓ కిరణ్ కుమార్, డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. పాఠశాల విద్యార్థులు ఓటర్లకు అవగాహన కల్పించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కు ఎంతో విలువైంద న్నారు. అలాంటి ఓటును అమ్ముకోరాదన్నారు. ఓటును స్వచ్ఛందంగా మీ ఇష్టాన ుసారం ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి, డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికా రులు, సిబ్బంది వందల సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

విద్యతోపాటు క్రీడలు కూడా అవసరం :రమేష్ రెడ్డి

విశాలాంధ్ర - రేణిగుంట : విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమని ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ రెడ్డి స్పష్టం చేశారు. రేణిగుంట మండలం శనివారం కుమ్మరపల్లి నందు రాస్ సంస్థ చైల్డ్ ఫండ్ వారి ఆర్థిక సహకారంతో రేణిగుంట మండలంలోని 40 గ్రామాలలోని పిల్లలతో వివిధ రకాల విద్య, అభివృద్ధి కార్యక్రమాలు, అందులో భాగంగా ఈ నెలలో అన్ని గ్రామాలలో పిల్లలకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు పిల్లలకు ఆటలు చాలా అవసరమన్నారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ భారతి మాట్లాడుతూ పిల్లలకు ఆటల వలన పిల్లల శారీరక మానసిక స్థితి ఉజ్వలంగా ఉంటుందన్నారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లి తండ్రులు గ్రామ పెద్దలు రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం (ఈఎస్ఎంఎస్) యాప్‌పై

నోడల్ అధికారులందరూ అవగాహన ఉండాలి

: జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : నోడల్ అధికారులకు కేటాయించిన ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించి ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్ర హెచ్ యం సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు సార్వత్రిక ఎన్నికలు -2024 సన్నద్ధత పై నోడల్ అధికారులు మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విధులు కేటాయించిన నోడల్ అధికారులు అందరూ సమన్వయం చేసుకుంటూ తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం, ఓటర్లను ప్రభావితం చేసే పలు రకాల వస్తువులు అక్రమ రవాణా నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి లో భాగంగా ఎంసిసి నోడల్ అధికారి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సమన్వయం చేసుకొని శాంతి భద్రతల పర్యవేక్షణ, సీజర్ ఆఫ్ క్యాష్, లిక్కర్, డ్రగ్స్, మద్యం మాదకద్ర వ్యాలు అక్రమ నిల్వలు తదితరాలపై చెక్ పోస్టులు, స్టాటిక్ సర్వైవలెన్స్ టీంలు, సంబంధిత ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఎన్నికల పర్యవేక్షణ పటిష్టం చేయడానికి ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం (ఈఎస్ఎం ఎస్) యాప్ ప్రతి నోడల్ అధికారులందరూ డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల తనిఖీలో పట్టుబడిన నగదు, నగలు, బంగారం , మద్యం డ్రగ్స్ వగైరా వివరాలు డేటాను ఇందులో ఎప్పటికప్పుడు నమో దు చేసి సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పెంచల్ కిశోర్,అడిషనల్ ఎస్పీలు రాజేంద్ర, వెంకట్రావు, అసిస్టెంట్ డిస్టిక్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి రవి కిరణ్, ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ ఆసీస్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ సి బి ఐ సి ఏ జె ప్రసాద్ సంబంధిత నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సూట్స్- ఒక అవలోకనం పై అవగాహన అవసరం

- ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి భీమారావు

విశాలాంధ్ర - చిత్తూరు: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రత్యేక కమిటీ ఎంపిక చేసిన "సివిల్ సూట్స్ - ఒక అవలోకనం" పై న్యాయ మూర్తులు పూర్తి అవగాహన కలిగి ఉండాలనిప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి ఇ. భీమారావు పేర్కొన్నారు. శనివారం చిత్తూరులోని స్థానిక జడ్పీ సమావేశం హాల్ నందు జి.వి.కృష్ణయ్య, రిటైర్డ్ జిల్లా జడ్జి. మోహన్ రావు, రిటైర్డ్ జిల్లా జడ్జి. జేసురత్న కుమార్, రిటైర్డ్ సివిల్ జడ్జి లతో కలసి రాష్ట్ర హై కోర్టు ఆదేశాల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని న్యాయ మూర్తులకు వివిధ అంశాలపై నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూమనీ సూట్‌లు, మార్ట్‌గేజ్ సూట్‌లు, పార్టిషన్ డాచ్ మరియు ఇంజక్షన్ సూట్‌ల గురించి జాగ్రత్త వహించడం ద్వారా జ్యుడీషియల్ ఆఫీసర్లు తమను తాము సన్నద్ధం చేసుకోవాలని ముఖ్య ఉద్దేశంతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని జ్యుడిషియల్ ఆఫీసర్లందరికీ పీరియాడికల్ వర్క్‌షాప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. న్యాయాధికారులకు చట్టం, స్థూలమైన మరియు విధానపరమైన ఎప్పటికప్పుడు అవసరమని భావించే ఇతర అధ్యాపకులలో మంచి జ్ఞానంతో సన్నద్ధం చేయడానికి, వారు తమ విధులను నమ్మకంగా సమర్థవంతంగా నిర్వర్తించడానికి, అధిక స్థాయి నిజాయితీని కొనసాగించడానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జిల్లా కేంద్రంలో మూడు నెలలకు ఒకసారి న్యాయశాఖ అధికారులకు వర్క్ షాపులు నిర్వహించాలని హైకోర్టు ప్రతిపాదించిందన్నారు ,ఈ సంవత్సరంలో, నాలుగు విడతలలో వర్క్ షాప్‌లను నిర్వహించడం జరుగుతుందని,వాటిలో ఒకటి ఇప్పుడు జిల్లా కేంద్రం లో హైకోర్టు ప్రత్యేక కమిటీ ఎంపిక చేసిన "సివిల్ సూట్స్ - ఒక అవలోకనం" నేటి అంశం. ఈ అంశం చాలా సముచితమైందన్నారు. న్యాయాధికారులందరికీ చాలా ఉపయోగపడుతుందని న్యాయవ్యవస్థకు ఇది ఒక అవకాశమని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్, జిల్లా జడ్జి అన్వర్ బాషా, పొక్స్ కోర్టు జిల్లా జడ్జి శ్రీమతి శాంతి,ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి,ఎస్.శ్రీదేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి,ఎస్. పి. డి. వెన్నెల, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి.డి.ఉమా దేవి,ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మాధవి, మేజిస్ట్రేట్,. ఎస్. శ్రీనివాస్ మూర్తి, నాల్గవ అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్‌షేక్. బాబజాన్ . స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కీర్తన, ఉమ్మడి చిత్తూరుజిల్లాలోనిఅదనపుసీనియర్‌జూనియర్ జడ్జీలు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెట్టింగ్ మాఫియా, గంజాయి స్మగ్లింగును ఉక్కుపాదంతో అణిచివేస్తాం

- మాజీ సీయం చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర - నాయుడుపేటరూరల్ : నాయుడుపేట పట్టణంలో శనివారం నిర్వహించిన ప్రజాగళంకు ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. నాయుడు పేట పట్టణంలోని వీధులన్నీ పసుపు జెండాలతో పసుపుమయం అయ్యాయి. సభ స్థలం జనసునామీని తలపిం చింది. వేలాదిగా హాజరైన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి చంద్రబాబు నాయుడు రెట్టించిన ఉత్సాహంతో తన ప్రసంగాన్ని కొనసాగించారు. స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ, జాతీయ స్థాయిలో తమ పార్టీ దృక్పథాన్ని ప్రజలకు తేల్చి చెప్పారు. జగన్మోహన్ రెడ్డి పై వ్యంగంగా ఆయన చేసిన విమర్శలకు తెలుగు తమ్ముళ్ల నుంచి విశేష స్పందన లభించింది. బెట్టింగ్ మాఫియాను, గంజాయి స్మగ్లిం గును ఉక్కుపా దంతో అణిచివేస్తామని తెలిపారు. ఇసుకసురుల భర తం పడుతూ, నూతన ఇసుక పాలసీని తీసుకొస్తామని తెలిపారు. తెలు గు దేశం పార్టీని ప్రజలు గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించి నారు. సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి, నెలవల విజయశ్రీ ఎంపికను చేసినట్లు ఆయన తెలిపారు. కుటుంబ పెద్ద వెసనపరుడైతే, కుటుంబం ఎలా దెబ్బతింటుందో, అవినీతిపరుడైన వ్యక్తి ముఖ్యమంత్రి అయితే, ఆ రాష్ట్ర పరిస్థితి ఏమిటో ప్రస్తుతం తేటతెల్లమైందని అన్నారు. ఈ నియోజకవర్గంలో షెడ్యూల్ కులాలు అధికంగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ ప్రాంత పేద ప్రజల బాగోగుల బాధ్యత తనదేనని,ఈప్రాంతాన్ని అభివృద్ధి చేసి సంపద సృష్టించి భావితరాలకు అందించే బాధ్యత తనదేనని అన్నారు. నేటి ప్రభుత్వం అమ్ముతున్న మద్యం బాటిళ్లు నాకు చూపించడానికి ఎవరైనా తెచ్చారా,అని చంద్రబాబు అడగగానే ఓ మద్యం ప్రియుడు బూమ్ బూమ్ మద్యం బాటిల్ చంద్రబాబు కు చూపించారు. జగన్మోహన్ రెడ్డి ఘనత బూమ్ బూమ్ అని చంద్రబాబు అనగానే సభ మొత్తం నవ్వులు పూసాయి. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రస్తుతం ఈ రాష్ట్ర ప్రభుత్వం అమ్ముతున్న నాసిరకం మద్యాన్ని పూర్తిగా ఆపివేస్తామని తెలిపారు. నూతన ఎక్సైజ్ పాలసీతో ప్రజలకు నాణ్యమైన, సరసమైన ధరలకే మద్యం అందించి ప్రజా రోగ్యం కాపాడుతామని అన్నారు. తమిళనాడు రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఈ నియోజకవర్గ ప్రజలు, ఈ రాష్ట్రంలోని పెట్రోల్ ధరలకు భయ పడి, తమ అవసరాలకు తమిళనాడుకి వెళ్లి డీజిల్ పెట్రోలు తీసుకొ స్తున్నా రని తెలిపారు. నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్న మత్స్యకా రులను ఆదుకుంటామని తెలిపారు. ఈ ముఖ్యమంత్రి పరిపాలనలో దివాలా తీసిన రాష్ట్రాన్ని బాగుపరచడానికి జాతీయస్థాయిలో ఎన్ డి ఏ ప్రభుత్వం సహకారం కావాలని తెలిపారు. పార్టీ శ్రేయస్సుకు ఇన్ని రోజులు కష్టించిన మాజీ తిరుపతి పార్లమెంటు సభ్యులు, నెలవల సుబ్రహ్మణ్యం కుమార్తెను పార్టీ అభ్యర్థిగా ప్రకటించడం తమకు సంతోషంగా ఉందని తెలిపారు. నియోజకవర్గ నుంచి నెలవల విజయశ్రీ ను సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. తిరుపతి పార్లమెంటరీ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి వరప్రసాద్ రావు ను కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సభ విజయవంతం కావడంతో చంద్రబాబు నాయుడు వెనుక నిల్చున్న నెలవల సుబ్రహ్మణ్యం చిరునవ్వులు చిందిస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ కనిపించారు. ఇన్ని రోజులు పాటు స్తబ్దుగా ఉన్న తెలుగు తమ్ముళ్లు రెట్టించిన ఉత్సాహంతో ఇక ముందుకు సాగుతారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మీ, మాజీ రాష్ట్ర మంత్రివర్యులు పరసా వెంకటరత్నం,ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్, తిరుపతి పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎస్ విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీంగ్ బూతుల్లో అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేపట్టండి

: రిటర్నింగ్ ఆఫిసర్ అదితి సింగ్

విశాలాంధ్ర - తిరుపతి : ఎన్నికలు జరిగే పోలింగ్ బూతుల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేపట్టాలని అధికారులనుద్దేశించి తిరుపతి ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫిసర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఆదేశాలు జారీ చేసారు. తిరుపతి నగరంలోని కొన్ని పోలింగ్ బూతులను శనివారం ఎలక్షన్ నిర్వహణ అధికారులతో కలిసి తిరుపతి ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫిసర్ అదితి సింగ్ పరిశీలించి తగు సూచనలు జారీ చేసారు. గతంలో కొన్ని సమస్యాత్మక సంఘటనలు జరిగిన పోలింగ్ బూతులను పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీస్ బందోబస్తు గట్టిగా వుండాలన్నారు. ఎస్టీవి నగర్ స్కూల్లోని 145,146,147 పోలింగ్ బూతులను, దాసరిమఠం, గాంధీపురంలోని వేణుగోపాల్ స్వామి స్కూల్, ఎమినెంట్ స్కూల్, మధురవాణి స్కూల్, గాంధీపురం ఎంట్రన్స్ లోని స్కూల్లో గల 154,155,156,157,158,159,160 పోలింగ్ కేంద్రాలను, అదేవిధంగా పాలిటెక్నిక్ కాలేజిలోని 52,53,99,100,101,102,103 పోలింగ్ కేంద్రాలను, దాని ప్రక్కనే వున్న శ్రీగోవింధరాజ స్వామి హైస్కూల్లోని 108,109 ,110,111 పోలింగ్ కేంద్రాలను కమిషనర్ పరిశీలించారు. అదేవిధంగా ప్రతి ఒక్క పోలింగ్ బూతును తనిఖి చేసి, అక్కడ ఎంతమంది సిబ్బందిని నియమించాలి, ఏఏ స్థానాల్లో విధులు కేటాయించాలో ముందుగా సిద్దం చేసుకునేలా వుండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కుర్చీలు, టేబుల్స్, లైటింగ్, ప్యాన్లు, స్విచ్ బోర్డులు అన్ని వుండేలా చూసుకోవాలన్నారు. త్రాగునీరు ఏర్పాట్లు, బాత్రుములు ఏర్పాటు, వికలాంగులు, వృద్దుల కొరకు ర్యాంపులు వుండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ రోజు ఎలాంటి సమస్యలు రాకుండా వుండేందుకు తగు చర్యలు చేపట్టాలని తిరుపతి ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫిసర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, అదనపు రిటర్నింగ్ ఆఫిసర్లు తిరుపతి అర్బన్ ఎమ్మార్వో వెంకట సూర్యనారాయణ రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ద్వారకనాధ రెడ్డి, సెక్టోరల్ ఆఫిసర్లు పాల్గొన్నారు.

మతతత్వ పార్టీలను ఓడించండి

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగనన్న మరలా గెలవాలి

- రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ఒక ఫంక్షన్ హాలు నందు శనివారం రోజున రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పార్టీ ముఖ్య నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ గెలుపే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్న నాకు పలు బాధ్యతలు అప్పగించడం జరిగిందని ఈ బాధ్యతలు వలన రాష్ట్రంలో పలు నియోజకవర్గాల్లో పార్టీ గెలుపు కోసం పనిచేయవలసిన అవసరం ఏర్పడిందన్నారు దీనివలన నియోజవర్గ పరిధిలో నేను గాని మా తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గాని నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడం జరుగుతున్నదన్నారు ఎవరు గాని మా గురించి ఆలోచించకుండా పట్టణంలో ఉన్న వార్డుల లో మండలంలో ఉన్న గ్రామాల్లో ప్రతి నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వాడవాడలా తెలియజేయాలన్నారు రాబోయే ఎన్నికల్లో జగనన్న వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ముఖ్యంగా ప్రజలకు చెప్పాలన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తో వాటర్ గ్రిడ్ పనులు ప్రాజెక్టులు పనులు జరుగుతున్నాయన్నారు ఇవి పూర్తయితే మన ప్రాంతంలో ఎలాంటి కరువు వచ్చిన నీటి సమస్య ఉండదన్నారు దీర్ఘకాలిక ఆలోచనలతో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు రాజంపేట పార్లమెంట్ పరిధిలో ఉన్న పుంగునూరు తంబాలపల్లి మదనపల్లె పీలేరు నాలుగు నియోజకవర్గాల్లో అధిక మొత్తంలో మైనార్టీ సోదరులు ఉన్నారన్నారు ప్రశాంతంగా జీవిస్తున్న హిందువులు మైనార్టీ సోదరుల మధ్య చిచ్చులు పెట్టడానికి బిజెపి టిడిపి టిడిపి రెండు మతతత్వ పార్టీలు పోటీ చేస్తున్నాయన్నారు బిజెపి కేసిన టిడిపి కేసినట్లే టిడిపికేసిన బిజెపికి వేసినట్లే అని ప్రజలకు చెప్పాలన్నారు మైనార్టీల మనోభావాలను దెబ్బతీసే విధంగా కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ అనేక మైనార్టీల వ్యతిరేక చట్టాలను తీసుకుని రావడం తిరిగిందన్నారు ఇలాంటి పార్టీలను చిత్తుచిత్తుగ ఓడించల్సిన అవసరం ఉందని ప్రజలకు చెప్పాలన్నారు రాజంపేట పరిధిలో ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వ్యక్తి గతంలో మన పుంగనూరు నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుని ముఖ్యమంత్రిగా ఉంటూ కోట్ల రూపాయలు సూట్ కేసులో దండుకుని వెళ్లిపోయిన వ్యక్తి మరలా హైదరాబాద్ నుండి సూట్ కేసు నిండా కోటరు రూపాయలు తీసుకుని రావడం జరుగుతున్నది అన్నారు మా తండ్రిని ఎదగనీకుండా ఇబ్బంది పెట్టిన ఈ వ్యక్తిని ఎన్నికల్లో ఓడించాల్సిన అవసరం ఉందని మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పై పరోక్ష వ్యాఖ్యలు చేయడం జరిగింది నన్ను మా తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎన్నికల్లో గెలిపించాలని పదేపదే కోరుతున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప నాయకులు వెంకటరెడ్డి యాదవ్ కొండవీటి నాగభూషణం కృష్ణమూర్తి ఎంపీపీ భాస్కర్ రెడ్డి చైర్మన్ అలీమ్ భాష జెడ్పిటిసి చంద్రారెడ్డి యాదవ్ మరియు కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.